అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శనివారం 01 ఏప్రిల్ 2023



దుస్సా రామ్మూర్తికి సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలోని పద్మశాలికాలనీలోని పద్మశాలి సంక్షేమభవన్ సంగారెడ్డి లో జరిగిన జైభారత్ సామాజిక విప్లవ రణభేరిలో జైభారత్ బీసీ పోరాట వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఖదిజ్ఞాసి దుస్స రామ్మూర్తి, జై భారత్ ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ఖదిజ్ఞాసి శ్రీనునాయక్‌లకు శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం, ప్రజా ఉద్యమకారుల నేతృత్వంలో సన్మానించారు.బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో జైభారత్ జాతీయ ఉపాధ్యక్షులు ఖదిజ్ఞాసి గుండువెంకన్న, ఎస్టీ పోరాటవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఖదిజ్ఞాసి శ్రీనునాయక్, బీసీ పోరాటవేదిక రాష్ట్ర సమితి నాయకులు వంగరి బ్రహ్మం,ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర సమితి సభ్యులు యాకుబ్‌నాయక్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏనగందుల రవి, చిలుకామరి జయరాములు, దుస్సా రమేష్,మద్దూరి వెంకటయ్య, మద్దూరి శేషగిరి, కోటరాములు, సోమకృష్ణ, మద్దూరిశేఖర్, కిషన్ పాల్గొన్నారు.

దేవాలయంలో మంచినీటి బోరు ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్

కట్టంగూరు మండల కేంద్రంలోని శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయంలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత నిధులతో రూ. 85వేలతో వేయించిన బోరు మోటర్‌ను శుక్రవారం టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ ప్రారంభించారు. అదేవిధంగా నకిరేకల్ మండలంలోని చందంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మాదగోని శంకర్ మాతృమూర్తి మాధగోని లక్ష్మమ్మ మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాద లింగస్వామి, రెడ్డిపల్లి సాగర్, వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, గార్లపాటి రవీందర్‌రెడ్డి, నూకల రఘునందన్‌రెడ్డి, పాలడుగు జోగయ్య, కప్పల జానయ్య తదితరులు ఉన్నారు.

ప్రజల్లోకి.. పార్టీలు..!



- బిజీ... బిజీగా నాయకులు
- ఒకరిపై మరొకరు మాటల తూటాలు
- వేడెక్కిస్తున్న రాజకీయం
- ఎన్నికలను తలపిస్తున్న కార్యక్రమాలు
- ఎక్కడ చూసినా అభ్యర్థులు... గెలపోటుములపై చర్చ



ఎన్నికలకు మరో 9 నెలలు మాత్రమే గడువు ఉండడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాధారణ ఎన్నికల వాతావరణం వేడెక్కిస్తుంది. పార్టీలు వరుస కార్యక్రమాలు చేపడుతుండడంతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఎన్నికల వాతావరణం తలపిస్తుంది. పార్టీలన్నీ ప్రజలకు దగ్గరఅయ్యే కార్యక్రమాలు చేస్తున్నాయి. దీంతో వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు కార్యక్రమాలలో బిజీబిజీగా గడుపుతున్నారు. ఇప్పటినుంచి ప్రజల్లో మమేకం కావాలని ఎవరికి వారే ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల వాతావరణ నెలకొంది.

నవతెలంగాణ- మిర్యాలగూడ

ఉమ్మడి జిల్లాలో రాజకీయ వాతావరణం వేడేక్కింది. గ్రామాల్లో రచ్చబండ వద్ద, పట్టణాల్లో ఛాయ్ హోటల్ వద్ద ఎక్కడ నలుగురు గుమ్ముగూడినా రానున్న అసెంబ్లీ ఎన్నికలపైనే చర్చ నడుస్తోంది. ఏ పార్టీ నుంచి ఎవరు పోటీ చేస్తారు... ఏ పార్టీ.. ఏ పార్టీతో కలిసి పొత్తు పెట్టుకుంటుంది...అలా జరిగితే ఏ పార్టీకి టికెట్ వస్తుంది...ఎవరు బరిలో ఉంటారు...ప్రధానంగా ఎవరెవరికి పోటీ ఉంటుంది... ఎవరికి గెలుపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అన్న దానిపైన ప్రధానంగా చర్చ నడుస్తోంది. ఇప్పుడు సాధారణ విషయాలను పక్కనపెట్టి ప్రధానంగా రాజకీయం గురించే చర్చ జరుగుతుంది. ఆయా ప్రధాన పార్టీలు ఇప్పటికే జనంలో కలిసేందుకు ఆయా కార్యక్రమాలు చేస్తూ ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నమయ్యాయి.

మహాసభలు, జన చైతన్య యాత్రలతో కమ్యూనిస్టులు

ఈసారి చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించాలనే లక్ష్యంతో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్నా కమ్యూనిస్టు పార్టీ జనంలో మమేకమయ్యేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రధానంగా మిర్యాలగూడ, నకిరేకల్ ,నల్గొండ కేంద్రీకరించే నియోజకవర్గంగా గుర్తించి అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. గ్రామస్థాయిలో పార్టీని ప్రతిష్ట పరిచేందుకు శాఖల నిర్మాణం చేస్తున్నారు. అదేవిధంగా ప్రజాసంఘాల నిర్మాణం కూడా చేపట్టి పార్టీ బలోపేతానికి శ్రీకారం చుట్టారు. గ్రామాల వారీగా నెలకొన్న ప్రాథమిక సమస్యలపై మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయా మండలాల్లో పాదయాత్రలు చేపట్టారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డివిజన్ కేంద్రాల్లో పెద్ద ఎత్తున పేదలతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ పోడు భూములు ఇవ్వాలని కూడా క్షేత్రస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేశారు. ప్రజా సమస్యలపై స్థానికంగా అనేక ఉద్యమాలు చేపట్టారు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు జిల్లా, రాష్ట్ర మహాసభలు నిర్వహించారు. ప్రజా సంఘాల వారిగా జిల్లా మహాసభలు నిర్వహిం చిన ఆ పార్టీ, నల్గొండ కేంద్రంగా రైతు సంఘం రాష్ట్ర మహాసభ ,మిర్యాలగూడ కేంద్రంగా గిరిజన సంఘం రాష్ట్ర మహాసభ నిర్వహిం చారు. ఈ మహాసభలకు వేలాదిమంది రైతులు గిరిజనలు తరలి రావడంతో కమ్యూనిస్టు క్యాడర్లో ఉత్సాహం కల్గింది. అంతేకాకుండా వేలాది వాహనాలతో జన చైతన్య యాత్రలు నిర్వహించి ఆయా ప్రధాన పట్టణాల్లో బహిరంగ సభల ద్వారా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి ప్రజలను చైతన్యపరిచారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ కార్మిక, కర్షక, సంఘర్ష్ ర్యాలీ ఈనెల 5న చలో ఢిల్లీ కార్యక్రమం తలపెట్టారు. దీనికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది మంది కార్మికులు రైతులు ఢిల్లీకి తరలి వెళ్లనున్నారు.

ఆత్మీయ సమ్మేళనంతో బీఆర్ఎస్

రాబోయే అసెంబ్లీ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యేలు మంత్రులు, ప్రజాప్రతినిధులు నియోజవర్గంలోనే ఉండాలని కేసీఆర్ ఇటీవల ఆదేశించారు. రాబోయే మూడు నెలల పాటు ప్రజల్లో మమేకమై కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అందులో భాగంగా మండలాల వారీగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఒక్కొక్క మండలంలో ఉన్న గ్రామాలను బట్టి క్లస్టర్‌గా విభజించి ఎమ్మెల్యేలు స్థానికంగా ఉండి ఆత్మీయ సమ్మేళనాలు చేస్తున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం జిల్లా ఇన్‌చార్జిగా మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని నియమించారు. నియోజకవర్గాలలో మండలాల వారిగా గ్రామాల వారిగా ఆత్మీయ సమ్మేళనాలు జోరుగా నడుస్తున్నాయి. ఈ సమ్మేళనంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి వాటిని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ పథకాలు అమలు కావడం లేదని వీటిపై ఆ పార్టీ నాయకులను ఓట్ల కోసం వచ్చినప్పుడు ప్రశ్నించాలని కార్యకర్తలను సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగానే కల్యాణలక్ష్మీ ,షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కూడా విస్తృతంగా పంపిణీ చేస్తున్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేశారు. బీజేపీప్రభుత్వం వల్ల రాష్ట్రాన్ని కలిగే నష్టాన్ని ప్రజలకు జరిగే నష్టాన్ని వివరించే పనిలో గులాబీ శ్రేణులను సిద్ధం చేస్తున్నారు.

హాత్ సే హాత్ జూడో యాత్రతో కాంగ్రెస్

ఇటీవల రాహుల్ గాంధీ చేపట్టిన హాత్ సే హాత్ జోడయాత్రను రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టాలని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులో భాగంగా ఆయన సైతం పాదయాత్ర చేస్తున్నారు అన్ని నియోజకవర్గాలలో పాదయాత్రలు చేపట్టాలని సూచించడంతో ఆయ నియోజకవర్గాలలో కాంగ్రెస్ నాయకత్వం యాత్రలు చేస్తూ ప్రజల్లో మమకమయ్యే ప్రయత్నం చేస్తున్నారు. మిర్యాలగూడ సూర్యాపేట, భువనగిరి నియోజకవర్గాలలో కాంగ్రెస్ క్యాడర్ హాత్ సే హాత్‌జూడో యాత్ర చేపట్టారు. నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ కోదాడ నియోజకవర్గం ఇప్పటికే పాదయాత్రను ప్రారంభించారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి త్వరలోనే బస్సు యాత్ర చేపడతానని ప్రకటించారు. అందులో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అధికార టీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ నాయకులు ఘాటైన విమర్శలు చేస్తున్నారు.కానీ ఆ పార్టీలో వర్గ విభేదాలు తలనొప్పిగా మారాయి. వీరి తీరు పట్ల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ కేడర్ పై అసంతృప్తి నెలకొంది.

శక్తి కేంద్రాలపై బీజేపీ దృష్టి

ఎలాగైనా ఈసారి రాష్ట్రంలో అధికారం చేపట్టాలని లక్ష్యంతో ఉన్న బీజేపీ క్షేత్రస్థాయిలో పార్టీని ప్రతిష్ట పరుస్తుంది. బూతుల వారిగా శక్తి కేంద్రాలుగా ఏర్పాటు చేసి కార్యకర్తలకు శిక్షణ ఇచ్చి ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించే విధంగా కార్నర్ మీటింగ్ చేపట్టారు.



ప్రజలపై పన్నులు... కార్పొరేట్లకు రాయితీలు

- మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి
- 5న చలో ఢిల్లీ
- విలేకరుల సమావేశంలో జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజలపై పన్నులు వేస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ దేశ సంపదను దోచుకు తింటున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోడీ సర్కార్‌ను గద్దె దించితేనే దేశానికి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి.. సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. కనీస మద్దతు ధర సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టంలో బడ్జెట్ పెంచి పని దినాలు పెంచి పని భద్రత కల్పించాలని కోరారు. మోడీ సర్కారు విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 10 లక్షల మంది రైతులు, రైతు కూలీలు, కార్మికులు హాజరవుతున్నట్టు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది పాల్గొంటున్నారని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం 26వేలు, పెన్షన్ 10వేలు అందరికీ చెల్లించాలని, అగ్నిపథ్ స్కీంను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్యారెంటీతో కూడిన సేకరణ పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర అందించి చట్టబద్ధత కల్పించాలన్నారు. పేద, మధ్యతరగతి రైతులకు కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలని, 60 ఏండ్లు పైబడిన వారందరికీ పెన్షన్ ఇవ్వాలన్నారు. నాలుగు లేబర్ కోడ్లు, విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలన్నారు. ధరల పెరుగుదలను అరికట్టాలని, ఆహార వస్తువులు, నిత్యవసరులపై జీఎస్టీని ఉపసంహరించుకోవాలన్నారు. పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంటగ్యాసులపై కేంద్రం ఎక్సైజ్ సుంకం తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింప చేయాలని కోరారు. ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీకి రైతులు, కార్మికులు, రైతు కూలీలు అధిక సంఖ్యలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు భవాండ్ల పాండు రాగిరెడ్డి మంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు, వెంకట్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నల్లగుంట్ల సోమయ్య, నాయకులు బాబునాయక్, జగన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లలిత్ మోడీ, నీరజ్ మోడీలకు కొమ్ముకాస్తున్న బీజేపీ ప్రభుత్వం

- డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నీరజ్ మోడీ, లలిత్ మోడీల కొమ్ము కాస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని డిసిసి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం భువనగిరి పట్టణం గెస్ట్ హౌస్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ పై వేటు వేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విడ్డూరంగా ఉందన్నారు. లలిత్ మోడీ, నీరజ్ మోడీ లకు కొమ్ము కాస్తూ హేయమైన చర్యలకు పాల్పడుతూ, అ ప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి ఆరు సంవత్సరాల పాటు అనర్హత వేటు వేయడం చాలా హేయమైన చర్యగా అభివర్ణించారు. లలిత్ మోడీ నిరాజ్ మోడీ నరేంద్ర మోడీ ఈ ముగ్గురు మోడీలు ఇంటిపేరు పెట్టుకొని రాజ్యాంగాన్ని భ్రష్టపట్టిస్తూ కేంద్రంలో మిత్రపక్షాలు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి సూరజ్ కోర్టు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 15000 జరిమానా విధిస్తే నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలు పార్లమెంట్ కు రాకుండా అనర్హత వేటు వేసిందని, దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో పేపర్ లీకేజ్ విషయంలో పూర్తి బాధ్యత కేటీఆర్ వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కమిటీ సభ్యులు తంగిలపల్లి రవికుమార్, బిసి కుంట్ల సత్యనారాయణ, కోట స్వామి, ఎడ్ల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, వడిచెర్ల కృష్ణ యాదవ్, గుర్రాల నాగరాజు, మంగా ప్రవీణ్ పాల్గొన్నారు.



మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక కృషి

- మున్సిపల్ సమావేశాన్ని బహిష్కరించిన కాంగ్రెస్ కౌన్సిలర్లు
- ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ఆమోదం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని మున్సిపల్ వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా రానున్న ఆర్థిక సంవత్సరానికి గాను రూ.2786.30 లక్షల అంచనాతో రూపొందించిన బడ్జెట్‌కు కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు.బడ్జెట్‌లో మున్సిపాలిటీ సాధారణ పరిపాలనతో పాటు ఇతర అంశాలను నిర్వహించేందుకుగాను వ్యయ కేటాయింపులు జరిపారు.ప్రతిపక్ష కాంగ్రెస్ కౌన్సిలర్లతో పాటు బీఆర్ఎస్ రెబల్ కౌన్సిలర్ జక్కుల వీరయ్య మున్సిపల్ సమావేశాన్ని బహిష్కరించారు.ఈ సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



లేఅవుట్ స్థలాలను కాపాడాలి.....

పట్టణంలో వివిధ వెంచర్లలో మున్సిపాలిటీ కేటాయించిన లేఅవుట్‌స్థలాలను కాపాడాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.మున్సిపల్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశానికి హాజరుకాకుండా ప్రధాన గేటు వద్ద నల్ల చొక్కాలు, కండువాలు ధరించి బైఠాయించారు. కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కార్యాలయంలోకి రాకుండా కాసేపు అడ్డుకున్నారు.అన్యాక్రాంతమైన లేఔట్ స్థలాల రక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని,ఈవిషయంలో అలసత్వం వహించడం తగదని కమిషనర్‌తో వాగ్వివాదం చేశారు.ఎట్టకేలకు కమిషనర్ కార్యాలయంలోకి వెళ్లగానే సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోయారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కష్టాల శ్రావణ్‌కుమార్, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, ఎరగాని విజయ, జక్కులవీరయ్య, బొల్లెద్దు ధనమ్మ, వేముల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుకు సాగాలి



నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

మహిళలు స్వశక్తితో ఎదిగి అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆర్డీవో భూపాల్ రెడ్డి ,సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ,సీపీఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి లు కోరారు .మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్ ఎంబ్రాయిడరీ ,కంప్యూటర్‌లో శిక్షణ ఇచ్చారు. శుక్రవారం వాటికి సంబంధించిన ధృవ పత్రాలను వారు మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుట్ల ఫౌండేషన్ ద్వారా మహిళలకు ప్రోత్సాహం అందించడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ చైర్మన్ సుశీల దేవి నిర్వహిస్తున్న సేవలు మరువలేమన్నారు. తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో విశేష కృషిచేసిన ఆరుట్ల దంపతులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. మహిళలు తమ హక్కులు స్వేచ్ఛ కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో శిక్షణ పొందిన 150 మంది మహిళలకు ధ్రువపత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ సుశీల దేవి ,ఎంపీపీ చీర శ్రీశైలం సర్పంచ్ బీమాగాని రాములు ,రామనంద తీర్థ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ సాయి లక్ష్మి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మంగ నరసింహులు ,మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

గాంధీభవన్‌లో కౌంటర్ పెట్టి పదవులు అమ్ముతున్న రేవంత్

- రేవంత్ వైఖరితో పరుగులు పెడుతున్న బీజేపీ
- కాంగ్రెస్ పార్టీకి నూక కిరణ్ రాజీనామా

నవతెలంగాణ-నల్లగొండ



కాంగ్రెస్ పార్టీలో ఏండ్ల తరబడి పనిచేసిన వారికి కాకుండా టీడీపీ నుంచి వచ్చిన బ్యాచ్‌కే పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పదవులు కట్టబెడుతు న్నారని, గాంధీభవన్‌లో కౌంటర్ పెట్టి పదవులను అమ్ముకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి నూక కిరణ్‌యాదవ్ ఆరోపించారు. శుక్రవారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన తండ్రి తాతల కాలం నుంచి కాంగ్రెస్‌లో పని చేశారని, తాను కూడా 2014 వరకు ఉద్యోగం చేసి ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రత్యక్షంగా రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పొన్నాల లక్ష్మయ్య ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్టీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని రేవంత్‌రెడ్డి అధ్యక్షుడిగా అయిన తర్వాత సీనియర్ కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు. ఒరిజినల్ కాంగ్రెస్ వలస కాంగ్రెస్ మాదిరిగా పార్టీ మారిందని, రేవంత్ పీఏలు రాష్ట్ర కమిటీలు రాస్తున్నారని ఆరోపించారు. 24 మంది ఉపాధ్యక్షులు, 84 మంది ప్రధాన కార్యదర్శులు, 15 మంది అధికార ప్రతినిధులుగా కమిటీలు వేస్తే అందులో యాదవులకు ప్రాధాన్యత లేదన్నారు. పార్టీలో తనకు ప్రాధాన్యత లేకపోవడం మూలంగా పార్టీకి రాజీనామా చేస్తున్నానని, తన రాజీనామాను ఆమోదించాలని కోరారు. రేవంత్ రెడ్డి తీరుతోనే రాష్ట్రంలో బీజేపీ ఉత్సాహంగా పరుగులు పెడుతుందన్నారు. తాను ఏ పార్టీలోకి వెళ్ళేది పది రోజుల తర్వాత నిర్ణయిస్తానని ప్రకటించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెరిక వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి చింతపల్లి బాలకృష్ణ ఉన్నారు.

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికే సిగ్గు చేటు

- మాజీ ఎంపీ హనుమంతరావు



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రశ్నించే గొంతులను కేంద్ర ప్రభుత్వం తొక్కేసే ప్రయత్నంలో భాగంగానే రాహుల్‌గాంధీపై అనర్హత వేటని, ఇది ప్రజాస్వామ్యానికే సిగ్గు చేటని మాజీ ఎంపీ,మాజీ పీసీసీ అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు.శుక్రవారం స్థానిక కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో మాజీమంత్రి,టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని,విద్వేషాలు తొలగిపోయి ప్రేమానురాగాలు పెరిగి దేశమంతా ఒకతాటిపై ఉండి దేశాబివృద్ధి జరగాలని ఆకాంక్షిస్తూ రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర నిర్వహించారని తెలిపారు.భారత్ జోడోయాత్ర తర్వాతా ఆ అంశం ప్రజల దగ్గరికి తీసుకెళ్లాలని దేశవ్యాప్తంగా హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహిస్తున్నారని తెలిపారు.అనేక కార్యక్రమాలతో పాటు ఆదాని ఆస్తులు ఏవిధంగా డొల్ల కంపెనీలతో కృత్రిమంగా సృష్టించబడ్డది దానికి నరేంద్రమోడీ ప్రభుత్వం ఏవిధంగా సహకరించిందనే అంశాల మీద నివేదిక ఇచ్చారన్నారు.ప్రజల సొమ్ము దోపిడీ గురించి రాహుల్‌గాంధీ వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక భయందోళనకు గురై నియంత తరహాలో అణిచివేసే ప్రయత్నం మొదలు పెట్టారని విమర్శించారు.పార్లమెంట్ వేదికగా రాహుల్ గాంధీ ఫిబ్రవరి 7వ తేదిన 2023 న లోక్ సభ సభ్యునిగా సాక్షిగా ఒక ప్రశ్న భారత ప్రధాని నరేంద్ర మోడీని ఆగడం జరిగిందని చెప్పారు. ప్రధాన మంత్రి, ఆదాని ఫ్లైట్ లో 2014 నుండి ఇప్పటి వరకు పర్యటించిన వివరాలు ఫోటోలతో, పత్రికలతో సహా ఆదారాలు చూపెడితే డబుల్ ఇంజన్ సర్కార్‌కు భయం పుట్టిందని ఎద్దేవా చేశారు.నాశనం చేస్తున్న దేశ ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికి గాంధీ కుటుంబం తన రక్తాన్ని చిందించిందని గుర్తుచేశారు.శ్రీరామనవమి వేడుకలలో నాథురామ్‌గాడ్సే ఫొటో పెట్టుకొని ర్యాలీ నిర్వహించడం వెనక ఆంతర్యం ఏంని ప్రశ్నించారు.ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, మహిళా కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, పట్టణ అధ్యక్షుడు ఎండి.అంజద్అలీ, మండల అధ్యక్షుడు కోతి గోపాల్‌రెడ్డి,చివ్వెంల మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్ననాయక్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,కౌన్సిలర్ వేములకొండ పద్మ, డీసీసీ కార్యదర్శులు నాగుల వాసు, అక్కినపల్లి జానయ్య,చెరుకురాము, జిల్లా అధికారప్రతినిధి కుందమల్ల శేఖర్, సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపకాల్లో అక్రమాలు

నవతెలంగాణ-మునగాల



మండలంలోని కలకోవ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపకాల్లో అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి విమర్శించారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.గ్రామంలోని లాటరీ ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేయకుండా కోదాడ లారీ అసోసియేషన్ బిల్డింగ్‌లో లాటరీని ఏ ర్పాటు చేయడం ఏంటని ప్రశ్నించారు.లాటరీ తీసే సమయంలో బిల్డింగ్‌లోకి ఎవర్ని లోనికి రానీయకుండా పోలీసు వారిని అడ్డుకున్నారని చెప్పారు.కోదాడ ఆర్డీఓ, మునగాల తహసీల్దార్ కలిసి అధికార పార్టీ వారికి ఉపయోగపడే విధంగా వ్యవహరించారని తెలిపారు.డ్రా తీయకుండానే లిస్టు రాసి ఇచ్చిన వారికి ఇచ్చిన వారి పేర్లను ఎంపిక చేయడం విడ్డూరంగా ఉందన్నారు.65 మంది లబ్దిదారుల్లో అసలైన అర్హులకు ఇండ్లు దక్కలేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఒకే కుటుంబంలోని వారికి, గతంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకొని బిల్లులు తీసుకున్న వారికి ఇండ్లు పంపిణీ చేయడం అన్యాయమన్నారు.అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందలేదని గుర్తుచేశారు.ఈ విషయమై కలెక్టర్ వెంటనే స్పందించి విచారణ జరిపించాలని కోరారు.ఆర్డీఓ, తహసీల్దార్‌పై తగిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ప్రజల సమక్షంలో లాటరీ తీసి అర్హులైన లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఇరుగు నిరంజన్, సాల లింగయ్య, పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా అశోక్

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా న్యాయవాది గోండ్రాల అశోక్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శుక్రవారం స్థానిక జిల్లా కోర్టులో జరిగిన ఎన్నికలో బార్ అసోసియేషన్ కమిటీని ఎన్నుకున్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న న్యాయవాదులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా గోండ్రాల అశోక్, ఉపాధ్యక్షుడుగా కంచర్ల సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా పోలబోయిన నర్సయ్య యాదవ్, సంయుక్త కార్యదర్శిగా రాంపాక ఉప్పలయ్య, కోశాధికారిగా రాచకొండ యాదగిరి, గ్రంథాలయ కార్యదర్శిగా కె.రఘు రామయ్య, క్రీడల సాంస్కృతిక కార్యదర్శిగా కోకా రంజిత్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా సుంకరరవి, పోలోజుమధు, మామిడి మట్టయ్య, పత్తిపాక రాధాకృష్ణ, తండు సైదులు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి పదవికి న్యాయ వాదులు పోలబోయిన నర్సయ్య, వెంకటేశ్వరరావు పోటీ పడ్డారు. ఇందులో ప్రధాన కార్యదర్శిగా పోలబోయిన నర్సయ్య యాదవ్ 51 ఓట్ల మెజారిటీతో వెంకటేశ్వరరావుపై విజయం సాధించారు. రెండవసారి అధ్యక్షుడుగా గోండ్రాల అశోక్ ఎన్నిక కావడంతో న్యాయవాదులు టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు.గోండ్రాల అశోక్‌కు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

2

శనివారం 01ఏప్రిల్ 2023

దాతల సేవలు అభినందనీయం



నవతెలంగాణ-హలియా

దాతల సేవలు అభినందనీయమని పాలెం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల ప్రసాద్ అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాలెం విద్యార్థులకు సంబంధించిన వాల్ పెయింటింగ్స్ వేయించిన ఓరుగంటి నవీన్‌ను శుక్రవారం ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ బిక్ల కంటి లక్ష్మమ్మ శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నతమైన స్థానాలలో ఉండి సమాజ సేవకు తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే.వెంకన్న, ఎస్.శ్రీనివాస్, డీ.పూజిత, అంగన్వాడి టీచర్ జయమ్మ, గ్రామస్తులు జక్కుల శ్రీనివాస్, మామిడి శంకర్, సైదులు, వెంకటయ్య, అశోక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లను సందర్శించిన ఎస్పీ



నవతెలంగాణ -చండూర్

కనగల్, చండూరు, మునుగోడు పోలీస్ స్టేషన్‌లను జిల్లా ఎస్పీఅపూర్వరావు సందర్శించి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు గురించి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ రేటును మరింత తగ్గించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ నరసింహారెడ్డి, చండూరు సీఐ అశోక్‌రెడ్డి, కనగల్ ఎస్ఐ నగేష్, మునుగోడు ఎస్ఐ సతీష్‌రెడ్డి, చండూరు ఎస్ఐ నవీన్ కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు చేయాలి

- కంటి వెలుగు శిబిరం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- పోడు భూములపై సమీక్ష



నవతెలంగాణ-మిర్యాలగూడ

అర్హులైన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయాలని జిల్లా కలెక్టర్ టీ. వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణం శాంతి నగర్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిర్యాలగూడ పురపాలక సంఘం బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న అనంతరం జిల్లా కలెక్టర్ కంటి వెలుగు శిబిరం తనిఖీ చేశారు. కంటి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును, రికార్డులను, అద్దాల పంపిణీ రికార్డులను పరిశీలించి, వైద్యాధికారులతో శిబిరాల నిర్వహణ తీరును తెలుసుకొన్నారు. ప్రతి రోజు సరాసరి 120 మందికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి వివరించగా అర్హులైన ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి రోజు కనీసం 140 మందికి కంటి పరీక్షలు చేయించేలా ఎస్‌హెచ్‌జీ, మెప్మా పొదుపు సంఘాల మహిళలూ, ఆశావర్కర్లు, అంగన్వాడీ, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం, సమన్వయంతో ప్రజలకు అవగాహన కలిగించి శిబిరానికి వచ్చేలా చూడాలన్నారు. అనంతరం శాంతి నగర్‌లో పట్టణ ప్రకృతి వనంను సందర్శించారు. పట్టణ ప్రకృతి వనం పరిశీలించి మున్సిపల్ కమిషనర్‌కు పలు సూచనలు చేశారు. పట్టణ ప్రకృతి వనంలో నడకదారి, ఫెన్సింగ్, ఇతర పనులు పూర్తి స్థాయిలో పది రోజుల్లో చేపట్టి అభివృద్ధి పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

పోడు భూముల పై సమీక్ష

మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయంలో మిర్యాలగూడ ఆర్డీఓ, మిర్యాలగూడ, దామరచర్ల, నిడమనూరు, త్రిపురారం, తిరుమలగిరి సాగర్, పెద్దవూర, అడవిదేవులపల్లి మండలాల ఎంపీడీఓలు, తహశీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, అటవీశాఖ అధికారులతో కలిసి పోడు పట్టాలు పంపిణీకి జాబితాపై



సమీక్షించారు. పోడు సాగు చేసుకుంటున్న అర్హులైన గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీకి రూపొందించిన అర్హుల జాబితాపై సమీక్షించి సూచనలు చేశారు. సబ్ డివిజనల్ కమిటీలో తిరస్కరించిన వాటికి సరైన కారణాలు తెలుపాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలననుసరించి పంచాయతీ, రెవెన్యూ, అటవీ అధికారులు పరిశీలన చేసి ఎఫ్ఆర్సీ కమిటీ అర్హులైన వారు తిరస్కరణకు గురికాకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ చెన్నయ్య తదితరులు ఉన్నారు.

వేములపల్లి పీహెచ్‌సీలో మహిళా ఆరోగ్య కేంద్రం తనిఖీ

శుక్రవారం వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళా ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి మంగళవారం మహిళలకు నిర్వహించే ఆరోగ్య పరీక్షలు నిర్వహణ తీరు, చికిత్సకు జిల్లా ఆస్పత్రికి రిఫరల్ చేస్తున్న వివరాలు వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆరోగ్య మహిళా కేంద్రాలకు వచ్చే మహిళలకు 8 రకాల ఆరోగ్య సమస్యలను గుర్తించి చికిత్స అందించాలని, సూక్ష్మ పోషక లోపాలు, శారీర బరువు నిర్వహణ, క్యాన్సర్ స్క్రీనింగ్, రొమ్ము క్యాన్సర్, మెనోపాజ్ నిర్వహణ, మూత్రనాల ఇన్ఫెక్షన్, రుతుస్రావ సమస్యల నిర్వహణ, సుఖ వ్యాధులు మొదలైనవి సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రధాన శాఖలు ఆరోగ్య, మెప్మా ఎస్‌హెచ్‌జీ గ్రూప్ మహిళల సమన్వయంతో మహిళలు ఉపయోగించుకునే విధంగా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. అవసరమైతే జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్సకు పంపించాలన్నారు.

సాగు చేసుకుంటున్న వారందరికీ పోడు పట్టాలివ్వాలి

పోడుభూములు సాగు చేసుకుంటున్న అర్హులైన వారందరికీ పోడు పట్టాలు ఇవ్వాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పోడు పట్టాల పంపిణీ కోసం రూపొందించిన అర్హుల జాబితాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ మొత్తం 12,337 దరఖాస్తులు రాగా ఫారెస్ట్ రిజర్వేషన్ కమిటీ 8,000 దరఖాస్తులను తిరస్కరించిందన్నారు. అలాగే 845 దరఖాస్తులను డివిజన్ స్థాయిలో తిరస్కరణకు గురయ్యాయన్నారు. 1,213 మందిని అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. అయితే తిరస్కరణకు గురైన దరఖాస్తులపైన మళ్లీ విచారణ జరిపి అర్హులు ఉంటే పోడు పట్టాలు అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి ఆర్డీవో జయచంద్రారెడ్డి, డీఎవో రాధ, ఎఫ్ఆర్‌ఓ ఆనందరెడ్డి, బాలాజీనాయక్ తాసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బండ శ్రీశైలం



నవతెలంగాణ-మునుగోడు

బీజేపీ ప్రభుత్వం ఎనిమిదేండ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్, మతోన్మాద అనుకూల విధానాలను రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలని అఖిల భారత సంఘాల పిలుపులో భాగంగా తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బండా శ్రీశైలం కోరారు. శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాల వల్ల వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదికిపైగా చేసిన సమరశీల పోరాటాల దాటికి కేంద్రం దిగివచ్చి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి సంవత్సరం దాటిన దొడ్డి దారిన అవే విధానాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, సాగర్ల మల్లేష్, తదితరులు ఉన్నారు.

మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీయే

- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు



నవతెలంగాణ-అడవిదేవులపల్లి

బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీయే అని మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. అడవిదేవులపల్లి మండలంలో శుక్రవారం సత్రశాల వద్ద బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా మారిన అప్పటినుండి కేంద్రంలో బీజేపీ నాయకులకు వణుకు పట్టిందని, దీని ప్రభావమే మన నాయకులపై ఈడీ, సీబీఐ కేసులతో భయపెడుతున్నారన్నారు. మీరు మా పై ఎన్ని కేసులు పెట్టుకున్న మేము అవినీతికి పాల్పడలేదు మాకు ఈడీ, సీబీఐ అంటే భయమే లేదన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను దేశవ్యాప్తంగా చర్చించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఆగ్రో చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, నారాయణరెడ్డి, మండల ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, వైస్ ఎంపీపీ కూరాకుల మల్లేశ్వరి గోపీనాథ్, జెడ్పీటీసీ కుర్ర సేవ్య నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కూరాకుల చినరామయ్య, ప్రధాన కార్యదర్శి కుర్ర శీను, మాజీ ఎంపీపీ కూరాకుల మంగమ్మ, మాజీ ఏఎంసి డైరెక్టర్ పోలు నాగార్జున ,గ్రామ సర్పంచులు మర్రెడ్డి, భీమా నాయక్ ,బొమ్మరబోయిన నాగేంద్ర రామారావు, తుమ్మల కొండలు ,పెరుమాల శీను, రమావత్ బాలు నాయక్, ఎంపీటీసీలు పేర్ల లింగయ్య, కుర్ర కృష్ణ కాంత్, బీఆర్ఎస్ మండల నాయకులు బండి వెంకటేశ్వర్లు, కేశబోయిన కొండలు, బండి నరసింహారావు, చందర్రావు, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

దసరా సినిమాలో అంగన్‌వాడీ టీచర్లను అవమానించే పాత్రను తొలగించాలి :సీఐటీయూ

నవతెలంగాణ-నల్లగొండ

దసరా సినిమాలో అంగన్‌వాడీ ఉద్యోగులను గుడ్లు దొంగతనం చేసే ఉద్యోగులుగా చిత్రీకరించిన సన్నివేశాన్ని తక్షణమే తొలగించాలని, సినిమా పరిశ్రమ, సెన్సార్ బోర్డును సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ .లక్ష్మీనారాయణ, తుమ్మల వీరారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. దసరా సినిమా మార్చి 30న సినిమా చిత్ర పరిశ్రమ రిలీజ్ చేసింది. ఈ సినిమాలో హీరోయిన్ పేరు వెన్నెల తన పాత్రను అంగన్‌వాడీ టీచర్‌గా చూపించారు. ఇంతవరకు బానే ఉంది. కానీ ఒక సందర్భంలో సాయంత్రం సమయంలో టీచర్ సెంటర్ తాళం తీసి, కొంగులో కోడిగుడ్లు దొంగతనంగా తీసుకెళుతున్నట్లు డైరెక్టర్ చూపించారు. ఇది అత్యంత దుర్మార్గం. చిరుద్యోగులను అవమానించడం తప్ప మరొకటి కాదన్నారు. ఐసీడీఎస్ ముందుకు నడవడానికి అంగన్వాడీ ఉద్యోగుల పాత్ర చాలా కీలకంగా పని చేస్తుందని, ఇంత త్యాగం చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులను కించపరచడం సరికాదని పేర్కొన్నారు.

93.23 కోట్ల బడ్జెట్‌కు మున్సిపల్ ఆమోదం

- హాజరైన జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని సుందరయ్యపార్క్‌లో శుక్రవారం నిర్వహించిన మున్సిపాలిటీ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 9,323.10 లక్షలకు ఆదాయం, వ్యయాలకు బడ్జెట్ సమావేశంలో ఆమోదించారు. ఇందులో ఇంటి పనులు 1,360 లక్షలు, ఇతర పన్నులు 1,196.10 లక్షలు మొత్తం కలిపి 2,556.10 లక్షల ఆదాయంగా బడ్జెట్‌లో పొందుపరిచారు. అలాగే శానిటేషన్‌కు 379 లక్షలు, 255.61 లక్షలు గ్రీన్ బడ్జెట్‌కు, ఇంజనీరింగ్, అడ్మినిస్ట్రేషన్, టౌన్ ప్లానింగ్ ఇతర వ్యయములకు 482.50 లక్షలు, ఇతర ఖర్చులు 454.99 లక్షలు మొత్తం 2,556.10 లక్షలుగా బడ్జెట్‌లో పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం నిధులు ప్లాన్ గ్రాండ్స్ 1,090 లక్షలు, నాన్ ప్లాన్ గ్రాంట్స్ 900 లక్షలు, ఇతర గ్రాంట్స్ 4,737 లక్షలు కాగా మొత్తం ఆదాయం 672 లక్షలుగా బడ్జెట్ సమావేశంలోని నివేదికల్లో పొందుపరిచారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ భార్గవ్, వైస్ చైర్మెన్ కుర్రవిష్ణు, కమిషనర్ రవీంద్ర సాగర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా మూడవ రోజు శుక్రవారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుండిగల్ యాదమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటమ్మ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రైమరీ స్కూల్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు జీ.వెంకటేశ్వర్లు, ప్రాథమిక ఉన్నత పాఠశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కోటయ్య, రమేష్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

రేనుబో రోస్టార్ కోడి పిల్లలు పంపిణీ



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పశుసంవర్ధక శాఖ ఆధర్వంలో రాయితీ రేనుబో రోస్టార్ కోడి పిల్లలను మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి ఏ. రవి, అమ్మనబోల్ పశు వైద్యాధికారి జ్యోష్న, సర్పంచ్‌లు స్రవంతి, సరిత, కొండయ్య, మాధవి, ప్రేమలత, సిబ్బంది సుజాత, అనిత రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ అంధత్వ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-దేవరకొండ

సంపూర్ణ అందత్వ నిర్మూలన ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని బద్య నాయకు తండాలో కంటి వెలుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ధర్మ తండాలో శ్రీగోపిసాద్ పండుగ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, స్థానిక సర్పంచ్ ఆంగోతు సీత, ఎంపీటీసీ నేనావత్ గాంలి బాయి బధ్యానాయక్, బొడ్డుపల్లి కృష్ణ, దస్రు, శ్రీను, లకుపతి, హరి, శంకర్, నరేష్ రవి, పల్సా కాటన్ గౌడు రుప్ల నాయక్, అంజియా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా మహమ్మద్ షరీఫ్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ మహమ్మద్ షరీఫ్‌ను నియమించినట్లు రాష్ట్రశాఖ ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం నిజామాబాద్ వేదికగా జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ అర్జున్‌రావు ప్రకటించారు. ఈ పదవిలో ఆయన మూడు సంవత్సరాలు పాటు కొనసాగరన్నారు. ఎంజీయూలో కొత్తగా ఏర్పాటు అయిన చరిత్రశాఖకు గౌరవం లభించినట్లు ఆయన అన్నారు. నల్లగొండ జిల్లా వేదికగా అనేక చారిత్రక అంశాలను పరిశోధనలకు తోడ్పాటు దొరికేందుకు అవకాశం ఉందన్నారు. తమ సహాధ్యాపకుడికి గౌరవం లభించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణప్రియ, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ కాసాని శ్రీను, ఇతర అధ్యాపకులు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ధాన్యం సేకరణకు సిద్ధం కావాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రబీ సీజన్ 2022 - 23 కు సంబంధించి ప్రభుత్వం కొనుగోలు చేసే ధాన్యం సేకరణకు అధికారులు తగు చర్యలు తీసుకొని సిద్ధం కావాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లకు సూచించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యాన్ని నిలువ చేసేందుకు మిల్లులను ఖాళీగా ఉంచుకోవాలని మిల్లర్లకు సూచించారు. అంతేకాకుండా హమాలీల కొరత రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, డీఎం నాగేశ్వరరావు, రైస్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-దామరచర్ల

బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాల పట్ల ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో దామరచర్లలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ నాయకులు విజయ్, డేవిడ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు దినేష్, లోకేష్, ఆనంద్, ప్రశాంత్, సాయి, ప్రసాద్, నవీన్, పాల్గొన్నారు.

కష్టాల్లో ఉన్నవారికి చేయూతనందించడం అభినందనీయం



నవతెలంగాణ-నకిరేకల్

కష్టాలలో ఉన్న వారికి బీదా వెలుగు ఫౌండేషన్ చేయూతనందించడం అభినందనీయమని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని తాటికల్ రోడ్డులో నిరుపేద కుటుంబానికి చెందిన మర్రి వెంకటేశ్వర్లు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. బీద వెలుగు ఫౌండేషన్ రూ. లక్ష సహాయంతో వెంకటేశ్వర్లు సతీమణికి కిరాణం దుకాణం పెట్టించి కుట్టు మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పేదలను ప్రోత్సహించడంలో స్వచ్ఛంద సంస్థలు ముందుండాలన్నారు. పేదలకు తమ వంతు సహాయ సహకారాలు చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బాణాల రామ్‌రెడ్డి, లాజరస్, శేఖర్, బీజీఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను తూతూ మంత్రంగా ఆమోదించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌ని తూతూ మంత్రంగా ఆమోదించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ లేదా జాయింట్ కలెక్టర్ హాజరై ఆమోదించాలని నిబంధనలో ఉన్న స్థానిక మున్సిపల్ చైర్మెన్, కమిషనర్ ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా మున్సిపాలిటీ ఆధీనంలో ఉన్న 700 గజాల నర్సరీ భూమి ప్రయివేట్ వ్యక్తుల చేతిలోకి ఎలా పోయిందన్న విషయంపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దైద స్వప్న, గాజుల సుకన్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రైళ్లను నిలుపుదల చేయాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో పలు రైలు నిలుపుదల చేయాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో మేనేజర్ తారకేశ్వర్‌కు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సాధన సమితి నాయకులు చేగొండి మురళీ యాదవ్ మాట్లాడారు. చెన్నై నారాయణాద్రి విశాఖ రైలు తిరుగు ప్రయాణంలో నిలుపుదల చేయాలని, ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అలానే త్వరలో ప్రారంభించనున్న వందే భారత్ రైలు, మిర్యాలగూడలో స్టాప్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జ్వాల వెంకటేశ్వర్లు, మురళీ యాదవ్, ఆటో యూనియన్ అధ్యక్షులు కొండలు,నాగ రాజు, ఖాదర్ బాబా, ఎస్ కే సైదులు, బి రామకృష్ణ, శ్రీను, పి వెంకటేశ్వర్లు, అంజయ్య, నిరంజన్, గోవిందు, బుచ్చయ్య,, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టోల్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

- నిరసన తెలిపిన ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు



నవతెలంగాణ-నల్లగొండ

కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న టోల్ చార్జీలను ఉపసంహరించుకోవాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని ఆల్ ఇండియా పబ్లిక్ అండ్ ప్రయివేట్ ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సుభాష్ విగ్రహం దగ్గర కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్‌ఫోర్ట్ కార్మికులపై వేస్తున్న బారాలకు నిరసనగా పదినిమిషాల వాహనాలు నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2019 మోటార్ వాహన చట్టం తీసుకువచ్చి ట్రాన్స్‌ఫోర్ట్ డ్రైవర్లపై, వాహనదారులపై అనేక భారాలు మోపుతుందని ఆరోపించారు. ఫిట్నెస్ చార్జీలు, రోడ్ టాక్సీలు, ఇన్సూరెన్స్‌లు, టోల్ ఛార్జీలు విపరీతంగా పెంచి కార్మికులపై మోపుతున్న బారాలకు నిరసనగా దేశవ్యాప్తంగా ట్రాన్స్‌ఫోర్ట్ రంగ కార్మికులు పోరాటాలకు సిద్ధమయ్యారని తెలిపారు. అందులో భాగంగా 10 నిమిషాలు వాహనాలు నిలిపివేసి కేంద్ర ప్రభుత్వానికి తమ నిరసనను తెలిపారని చెప్పారు. ఏప్రిల్ ఒకటి నుండి పెంచుతున్న టోల్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న దేశ రాజధాని ఢిల్లీలో చేపట్టిన ధర్నాకు ట్రాన్స్‌ఫోర్ట్ రంగ కార్మికులందరూ పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కందుల అశోక్, వేముల వెంకన్న, ది ఎలక్ట్రిసిటీ స్టోర్ ప్రయివేట్ ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు నిరసన మెట్ల వెంకన్న, బాతుక యాదగిరి, జక్కల సాయి, నరసింహ, శేఖర్, సలీం, ప్రభుచారి తదితరులు పాల్గొన్నారు.

1న కార్పెంటర్ల పనిబంద్

- ఈనెల 5న చలో ఢిల్లీను జయప్రదం చేయండి :సీఐటీయూ



నవతెలంగాణ-నల్లగొండ

ప్రతినెలా మాదిరిగానే ఏప్రిల్ ఒకటవ తేదీన కమ్మరి, వడ్రంగి, కార్పెంటర్ల పనిబందు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కమ్మరి, వడ్రంగి, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నల్లగొండ పట్టణ అధ్యక్షులు సలివొజు సైదాచారి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో కమ్మరి, వడ్రంగి, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్లగొండ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పెంటర్ల సమస్యలపై పనిచేస్తూ నలగొండ పట్టణంలో కమ్మరి, వడ్రంగి, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అనేక హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు. అర్హులైన కార్పెంటర్లకు ఇండ్లు, స్థలాలు, సంక్షేమ బోర్డు ద్వారా ద్విచక్ర వాహనాలకు రుణాలు, బ్యాంకుతో లింకు లేకుండా 2 లక్షల రూపాయలు పనిముట్లకు రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలపై సీఐటీయూ కేంద్ర కమిటీ పిలుపుమేరకు ఏప్రిల్ 5న చలో ఢిల్లీ పార్లమెంటు ముందు ధర్నాలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, కమ్మరి, వడ్రంగి , కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి దాసోజు ప్రభుచారి, కొల్లోజు జనార్దన్‌చారి, ఏలేశ్వరం జగదీశ్వరచారి, బైరోజు అంజయ్యచారి, దేవులపల్లి పురుషోత్తమాచారి, కావులపల్లి సురేష్, గుంటోజు సోమయ్య, బై రోజు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టంపై సమగ్ర నివేదిక రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఇటీవల ఆకాల వర్షాలు, వడగళ్ల వాన, ఈదురు గాలులతో జిల్లాలో జరగిన పంట నష్టంపై ప్రాథమిక నివేదిక ననుసరించి రైతు వారీగా పంట నష్టం వివరాలు అంచనా వేసి సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానశాఖ, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టం వివరాలపై ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎక్కువ నష్టం జరిగినప్పుడు పంట నష్టం వివరాలు సేకరించడం జరుగుతుందని, పంట సాగు విస్తీర్ణంలో, ఉత్పత్తిలో 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టం సంభవించిన వివరాలు క్షేత్రస్థాయిలో రైతు వారీగా, కౌలు రైతు వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని, సర్వేలో గుర్తించిన అంశాలను నిర్దిత ప్రొఫార్మాలలో బ్యాంక్ అకౌంట్ వివరాలతో సహా పొందుపరచాలని ఆయన సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను కోరారు. మండలాలలో సర్వే చేస్తున్నప్పుడు తహసీల్దార్లు సహకరించాలని తెలిపారు. పంట నష్టం నివేదిక ప్రభుత్వానికి నష్ట పరిహారంకు మంజూరుకు పంపించడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సుచరిత, జిల్లా ఉద్యానశాఖ అధికారిణి సంగీత లక్ష్మి, వ్యవసాయశాఖ ఏడీ హుస్సేన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈనెల 5న డాక్టర్ జగ్జీవన్‌రామ్, 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ల జయంతి ఉత్సవాల సందర్భంగా నేడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు షెడ్యూలు కులాల, షెడ్యూలు తెగల ప్రజాసంఘాల నాయకులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా సంఘాల నాయకులు సకాలంలో హాజరై తమ సలహాలు, సూచనలను అందజేయాలని పేర్కొన్నారు.

చిరుధాన్యాల వాడకం ఆరోగ్యానికి ఎంతో మేలు

హుజూర్‌నగర్ : చిరుధాన్యాల వాడకం నిత్యజీవితంలో ఆరోగ్యపరంగా మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయని జిల్లా వయోవృద్ధుల మహిళ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి జ్యోతి పద్మ అన్నారు.శుక్రవారం పట్టణపరిధిలోని అంగన్వాడీ కేంద్రం-3 పరిధిలో జరిగిన పోషణ్ పక్వాడ్ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు.గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికల రక్తహీనతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార పోషక విలువలను గురించి, చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సీడీపీఓ ఉమాదేవి, కోఆర్డినేటర్ ఎల్. కృష్ణయ్య, డీసీపీఓ రవి, సూపర్వైజర్లు సోమమ్మవసంతలక్ష్మీ, కోఆర్డినేటర్ వై.రాజేష్ పాల్గొన్నారు.



కిరాణా జనరల్ స్టోర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్‌పరిధిలోని ఐదవ వార్డులో బండి సోమన్న మహేష్ కిరాణం జనరల్ స్టోర్ షాప్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మూల యాదగిరి, మోడపు వీరన్న, శివరాత్రి చంద్రయ్య, మూల వెంకన్న, వీరన్న, బండి లాలు, సోమన్నా రాయణ, స్వామి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.





రేషన్ షాపుల ద్వారా పోస్టల్ బ్యాంకింగ్ సేవలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రేషన్ షాపుల ద్వారా ఇకనుండి పోస్టల్ బ్యాంకింగ్ సేవలు అందిస్తామని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.మోహన్‌రావు తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్‌లో ఆయన చాంబర్ నందు జిల్లా రేషన్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు వారి ద్వారా రేషన్‌డీలర్లకు బిజినెస్ కరస్పాండెంట్‌గా ఏర్పరచడానికి సెంట్రల్ గవర్నమెంట్ పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా రేషన్ డీలర్లతో లావాదేవీలు జరపడానికి సన్నాహం చేస్తుందన్నారు.గ్రామీణ ప్రాంతాలలో రేషన్‌డీలర్లతో బ్యాంకు సేవలు అందించేందుకు ఆసక్తి కలిగిన డీలర్లు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఆసక్తి ఉన్న డీలర్లంతా ఈ సేవలు ఉపయోగించుకుని అదనపు ఆదాయం పొందాలన్నారు.పోస్టల్ శాఖ ఉద్యోగి మణికంఠ రేషన్ షాపుల ద్వారా అందించనున్న ఆన్‌లైన్ సేవలపై డీలర్లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ సుదర్శన్‌రెడ్డి,ఎస్ఓ పుల్లయ్య, డీడీసీఎస్‌లు, రేషన్‌డీలర్లు పాల్గొన్నారు.



సంఘం అభివృద్ధికి రైతులు సహకరించాలి

నవతెలంగాణ-మునగాల

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి రైతులు తమ వంతు సహకారం అందించాలని మునగాల సింగిల్ విండోచైర్మెన్ కందిబండ సత్యనారాయణ అన్నారు.శుక్రవారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన మహాజన సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు.రైతులు తీసుకున్న రూ.6.36 లక్షల దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.సంఘం కార్యాలయంలో అందుబాటులో వున్న ఎరువులు, విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మునగాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలుకేంద్రంలో పంటలను విక్రయించి మద్దతుధర పొందాలన్నారు.ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు బేతం చెన్నారెడ్డి, సంఘం డైరెక్టర్లు దేవరంవెంకటరెడ్డి, వుప్పులమట్టారెడ్డి, వీరభద్రరావు,కాసర్ల సక్కుబాయమ్మ రామనర్సయ్య, భూక్యాచంద్రు,రాజశేఖర్‌రెడ్డి, సీఈఓ రాజుల బసవయ్య పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్‌లోనే ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి యాతాకుల రాజన్న మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో మహా జననేత మందకృష్ణ మాదిగ,మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్‌గౌడ్ పిలుపుమేరకు రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29 ఏండ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తూ ఎస్సీలలో 59 మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగే విధంగా వర్గీకరణ పోరాటం చేస్తే గతంలో ఐదేండ్ల ఫలితాలు అనుభవించిన విషయం విధితమేనన్నారు. అయితే కొంతమంది స్వార్థపరుల వలన వర్గీకరణను తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందన్నారు.అయినా ఎంఎస్‌పీ,ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తూ సమాజంలో అణగారిన వర్గాల,మహిళల రక్షణ హక్కుల సాధన కోసం కేంద్రంపై పోరాడుతూనే ఉన్నాయన్నారు.గత ప్రభుత్వాలపై పోరాడుతున్న క్రమంలో బీజేపీ నాయకులు తమ పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టుకొని అధికారంలోకొచ్చి 9 ఏండ్లవుతున్నా ఎస్సీ వర్గీకరణపై చర్చ జరగకుండా మాదిగ ఉపకులాలను కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు.ఇప్పటికే వేలాదిమంది నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్‌లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో బీజేపీ నామరూపం లేకుండా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్ర వీరస్వామిమాదిగ,కనుకుంట్ల వెంకన్నమాదిగ, కొండపల్లిఆంజనేయులు, పాల్వాయి బాలయ్యమాదిగ, కర్ల విజయరావు, పులినాగేశ్వరరావు, పుట్టలమల్లేష్, గార కనకయ్య, దైదవెంకన్న, దాసరి వెంకన్న, చెరుకుపల్లి సతీష్, కిరణ్, మేడి కృష్ణమాదిగ, చింత వినయ్‌బాబుమాదిగ, కొండల్‌మాదిగ, చింతవెంకన్న, పాలడుగు శ్రీకాంత్, కొత్తపెల్లి ఆంజనేయులుమాదిగ, కొండగడుపుల శ్రీనివాస్‌మాదిగ, తాటిపాముల నవీన్, సూరారపుయుగంధర్‌మాదిగ, మిరియాల చిన్ని, చెరుకుపల్లి రాజు, వంశీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల డ్రా

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో రెండు పడక గదుల ఇండ్ల లబ్దిదారుల ఎంపిక కార్యక్రమం ఆర్డీఓ కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మునగాల మండలపరిధిలోని కలకోవ గ్రామంలో 65 మంది అర్హులు ఉండగా, వారిలో 40 మందికి 40 ఇండ్లను డ్రా తీసి కేటాయించారు.అదేవిధంగా మునగాల మండలం కలకోవ గ్రామంలో ప్రభుత్వం 40 ఇండ్లు నిర్మించగా 74 మంది అర్హులను ఎంపిక చేశారు.వారిలో 40 మందికి 40 ఇండ్లు డ్రా తీసి రెండు పడక గదుల ఇండ్లు కేటాయించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల డ్రా మొత్తం పోలీసుల పహారాలో సాగింది.ఇండ్లు వచ్చిన లబ్దిదారులు ఆనందంతో ఉండగా రానివారు బాధతో వెనుదిరిగి వెళ్లారు.అనంతరం ఇండ్లు రాని వారు ఆర్డీవో కార్యాలయం ముందు మహిళలు పెద్దఎత్తున పాల్గొని ధర్నా నిర్వహించి ఆర్డీవో కిషోర్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు శ్రీనివాస్‌శర్మ, జవహర్, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేట్‌సంస్థలకు పెద్దపీట వేస్తున్న మోడీ ప్రభుత్వం

నవతెలంగాణ-మఠంపల్లి

కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తూ దేశ సంపదను అంబానీ,అదానీలకు బీజేపీ ప్రభుత్వం కట్టబెడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు.శుక్రవారం సీఐటీయూ,రైతు సంఘం, వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపు ప్రచారజాతా మండలానికి చేరుకున్న సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా నిలబెట్టుకోలేకపోయిందన్నారు. గ్రామీణ పేదలు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే భాగంగా ప్రతి ఏటా బడ్జెట్‌లో పెద్దఎత్తున నిధుల కోతపెడుతుందన్నారు.పెట్రోల్,డీజిల్ ధరలను విపరీతంగా పెంచడం మూలంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడానికి కారణమైందని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ చట్టాల పేరుతో కార్మిక వర్గం సాధించుకున్న అనేక హక్కుల్ని ప్రభుత్వం కాలరాసే విధంగా పార్లమెంట్‌లో చట్టాలు చేసిందని, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి అబాసు



కోదాడలో...

పాలయిందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడం కోసం ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె వెంకట్‌రెడ్డి,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలునాయక్, రాష్ట్ర నాయకులు పాండు నాయక్ ,సిఐటియు జిల్లా నాయకులు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోషణ బోయిన హుస్సేన్,సీఐటీయూ మండల నాయకులు షేక్ రణమియా, రైతు సంఘం నాయకులు షాగం శెట్టి జగన్మోహన్‌రెడ్డి, నాయకులు కంటు కోటయ్య, పొదిల సైదులు, పొడి శెట్టి రాము ,మైసయ్య, దేవుల ,చల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మేళ్ళచెర్వు : చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారజాతా మండలానికి చేరుకుంది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు



హుజూర్‌నగర్‌లో..

శీలం శ్రీను, పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, ప్రజా సంఘాల మండల నాయకులు, గుండు సైదులు, అంజి, ఆదినారాయణ, ఉప్పలమ్మ, కామేశ్వరి, కోటమ్మ, పాలెల్లి వెంకటేశ్వర్లు, నరేష్, ఉపేందర్, వేణు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న మోడీ

హుజూర్‌నగర్‌టౌన్: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు.సీఐటీయూ, రైతుసంఘం, వ్యవసాయ కార్మికసంఘాల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపు ప్రచారజాతా శుక్రవారం హుజూర్‌నగర్‌కు చేరుకుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా నిలబెట్టుకోలేకపోయిందన్నారు.సంవత్సరానికి కోటి ఉద్యోగాలని ప్రయివేటీకరణ పేరుతో లక్షలాది ఉద్యోగాలను ఊడగొట్టారన్నారు.నల్లధనం వెలికితీత పేరుతో నోట్ల రద్దు చేసిన బీజేపీ ప్రభుత్వం అంతకంటే పెద్దనోట్లను ముద్రించి అవినీతికి పెద్దఎత్తున తెర లేపిందని విమర్శించారు. అనేక దశాబ్దాల పాటు గ్రామీణ పేదలు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీచట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా ప్రతిఏడాది బడ్జెట్‌లో పెద్దఎత్తున నిధులకోత విధిస్తున్నారని విమర్శించారు.పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడానికి కారణమైందని ఆవేదన వ్యక్తం చేశారు.లేబర్‌చట్టాల పేరుతో కార్మికవర్గం సాధించుకున్న అనేక హక్కుల్ని ప్రభుత్వం కాలరాసే విధంగా పార్లమెంట్‌లో చట్టాలు చేసిందన్నారు.ఈనెల 5న ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమానికి పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి, శ్రీరాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి దుగ్గి బ్రహ్మం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, వ్యవసాయకార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్, చిన్నం వీరమల్లు, పాశం వెంకట్‌నారాయణ, సాంబయ్య, పంగా వెంకటి, మైలవరపు అర్జున్‌రావు,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం కోదాడకు వచ్చిన కార్మిక సంఘాల ప్రచార జాతా కు స్వాగతం పలికి మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక విధానాలను వ్యతిరేకించాలని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు తిప్పికొట్టాలని 5వ తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ, సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు,సీఐటీయూ సీనియర్ నాయకులు జుట్టుకొండ బసవయ్య, దాసరి శ్రీనివాస్, గంట నాగరాజు, మన్యం లింగయ్య, ఎం.వెంకటేశ్వర్లు, సైదులు, వెంకన్న, రాములు, తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లిలో...

ప్రజా వ్యతిరేకి మోడీ ప్రభుత్వం గద్దె దిగడం ఖాయం

పెన్‌పహాడ్ : ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు అన్నారు.సీఐటీయూ, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపు ప్రచారజాతా మండలానికి చేరుకుంది.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు.కేంద్రప్రభుత్వాన్ని నిలదీయడం కోసం ఈనెల 5న ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమానికి పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, సీఐటీయూ మండల కన్వీనర్ రణపంగ కృష్ణ, వ్యవసాయకార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీను, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా మసీదులో సౌకర్యాలు కల్పించాలని నిరసన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే ఉస్మానియా మసీదులో పవిత్ర రంజాన్ సందర్భంగా వసతులు లేక ఉపవాసదీక్ష దారులుతీవ్ర ఇబ్బందులు తెలిపారు.శుక్రవారం రంజాన్ వేలలో ఉపవాసదారులు నిరసన దీక్షలు చేశారు.ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ మసీదులో తాగునీరు ,విద్యుత్, పారిశుధ్యం లేకపోవడం వలన ఉపవాసదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.మంచినీటి సౌకర్యం కూడా లేదన్నారు.మసీదులో ఉన్న ఫిల్టర్ బెడ్‌ను వెంటనే రిపేర్ చేయాలన్నారు.మసీదులో ఉన్న కాంక్రీట్ మీద కొబ్బరి తివాచీలు వేయాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాలను వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ అధికారులు బేఖాతర్ చేస్తున్నారని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని వక్ఫ్‌బోర్డు అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో షేక్ మన్సూర్‌అలీ,సైదా, ఎస్‌కె.అలీ, ఎండి షఫీ,ఎండి అబ్దుల్ రహీం, ఎస్‌కె జానీపాషా, నవాబ్‌జాని, ఇబ్రహీం,రసూల్, అక్బర్, ఎండి.ఖయ్యూం, యూసుఫ్,ఎస్‌కె.ఖాశీం తదితరులు పాల్గొన్నారు.



మహిళా జీవనోపాధుల కల్పనలో మెప్మా జిల్లావిభాగం రాష్ట్రంలో ప్రథమస్థానం



నవతెలంగాణ-సూర్యాపేట

మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు వారి జీవనోపాధులను మెరుగుపరుచుకునేందుకు పలు ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుటకు స్త్రీ నిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ సంస్థ ద్వారా సూర్యాపేట జిల్లాలోని (5) మున్సిపాలిటీల పరిధిలో 2021-22 ఆర్థిక సంవత్సరంలో సంఘాల మహిళలకు అధిక మొత్తంలో రుణాలందించిన మెప్మా జిల్లా విభాగం రాష్ట్రంలో ప్రథమస్థానం సాధించింది.శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన స్త్రీనిధి రాష్ట్రస్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రామీణ, పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీద జిల్లా మెప్మా అధికారి రమేష్‌నాయక్ అవార్డును అందుకున్నారు.ఈ అంశంలో జిల్లాలోని మున్సిపాలిటీలలో అధికమొత్తంలో రుణాల పంపిణీ చేయడం, నిరర్థక బకాయిలు లేకుండా చూడడం వలన జిల్లాకు ప్రత్యేకగుర్తింపు దక్కింది.

సీపీఆర్‌తో 50 శాతం గుండెపోటు మరణాలు తగ్గించొచ్చు

- కలెక్టరేట్‌లో సీపీఆర్‌పై శిక్షణా తరగతులు
- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఆకస్మిక గుండెపోటు వల్ల వ్యక్తులు మరణించకుండా సీపీఆర్‌విధానంతో 50 శాతం ప్రాణాలు కాపాడిన వారమవుతామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సీపీఆర్‌పై ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులనుద్దేశించి మంత్రి మాట్లాడారు.వయస్సుతో నిమిత్తం లేకుండా ఆకస్మిక గుండెపోటు వల్ల అనేకమంది మరణిస్తున్నారని వస్తున్న వార్తలు బాధను కలిగిస్తున్నాయన్నారు.ఆకస్మికగుండెపోటు వల్ల సంభవించే మరణాలను తగ్గించేందుకు ప్రభుత్వం కార్డియో పల్మనరీసస్‌సీటేషన్ పై వైద్య ఆరోగ్యశాఖతో పాటు సాధారణ ప్రజలందరికీ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.జీవన విధానంలో,వాతావరణం లో మార్పులు, ఆహారపు అలవాట్లు, ప్రకృతికి వ్యతిరేకంగా జరుగుతున్న పరిమాణాలు, పని ఒత్తిడి, పనులలో పోటీ తత్వం, మనిషి ఆశలు ఎక్కువగా పెంచుకోవడం వల్ల ఒత్తిడి ఎక్కువై గుండెపోటు వస్తుందన్నారు. ప్రభుత్వం వైద్యరంగంలో వేగంగా మార్పులు తీసుకువచ్చిందన్నారు.గతంలో ప్రభుత్వ దవాఖానలకు పోవద్దని దానిపై పాటలుకూడా పాడేవారని, కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వంపై నమ్మకం పెరిగిందన్నారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో ప్రసవాల సంఖ్యపెరిగిందని తెలిపారు.గతంలో సిబ్బంది కొరత ఉండేదని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సిబ్బందిని నియమాకాలు చేపట్టిందన్నారు.ప్రభుత్వ దవాఖానలు ప్రైవేటు దావాఖానాలకు దీటుగా నడుస్తున్నాయని పేర్కొన్నారు.అదనపుకలెక్టర్ పాటిల్‌హేమంతకేశవ్ మాట్లాడుతూ కోవిడ్ తర్వాత మారిన పరిస్థితులకు వాతావరణ మార్పులకు వయస్సుతో నిమిత్తం లేకుండా గుండెపోటుతో మరణిస్తున్నారన్నారు.దీనిని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం సీపీఆర్‌పై ముందుగా మాస్టర్ ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు



చేయడం,తర్వాత రాష్ట్రంలోని ప్రజలందరికీ శిక్షణ ఇస్తున్నామన్నారు.ముందుగా వైద్య సిబ్బందికి తర్వాత పోలీసు మిగిలిన అన్ని శాఖలకు, ఐదుగురు రీసోర్స్ పర్సన్ ద్వారా ట్రైనింగ్ ఏర్పాటు చేశామన్నారు.అనంతరం కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సీపీఆర్) చేయు విధానాన్ని మంత్రి ట్రైనర్స్ సలహా మేరకు చేసి చూపించారు.అనంతరం మంత్రి కలెక్టర్‌తో కలిసి సీపీఆర్‌పై శిక్షణ పొందిన వారికి ధృవపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్,జెడ్పీ చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జెడ్పీటీసీ జీడిభిక్షం, అదనపుకలెక్టర్ ఎస్. మోహన్‌రావు,డీఎంహెచ్‌ఓ కోటాచలం, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ హర్షవర్ధన్, డాక్టర్ కల్యాణ్, కార్యాలయ ఏఓ శ్రీదేవి, ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీఎస్పీ నాగభూషణం, మాస్టర్ ట్రైనిస్ ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా జూలకంటి జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చివ్వెంల

బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు, వైస్‌ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం సూర్యాపేట క్యాంప్ కార్యాలయంలో జీవన్‌రెడ్డి చేత మంత్రి జగదీశ్‌రెడ్డి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజాసేవలో కొనసాగుతూ జీవన్‌రెడ్డి భవిష్యత్‌లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం బీఆర్ఎస్ నాయకులు బచ్చలి జ్యోతిబాబు, తుర్క హరీష్, ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ఉండ్రుగొండ లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు చేశారు.దురాజ్‌పల్లిలోని ఆలేటి ఆటం వరల్డ్ అనాథాశ్రమంలో అన్నదానం చేశారు. స్వామి వివేకానంద వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.అదేవిధంగా అక్కలదేవిగూడెం గ్రామంలో అన్నదానం చేశారు.మండలకేంద్రంలో జేజేఆర్ యూత్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు,సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



ధ్యానం,యోగాతో ఒత్తిడి తగ్గుముఖం

- ఎస్పీ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-సూర్యాపేట

ధ్యానంతో ఒత్తిడి తగ్గి ప్రశాంతత లభిస్తుందని,తద్వారా ఆరోగ్యంగా ఉండగలుగుతామని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు.శ్రీరామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో పోలీసు నియామక ఉచిత శిక్షణలో శిక్షణ పొందుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు శుక్రవారం స్థానిక అంతటి విజయ్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన ధ్యాన శిక్షణా శిబిరంలో ఆయన మాట్లాడారు.ధ్యానం, మెడిటేషన్ చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు.ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉంటామని సంతోషంగా ఉంటామని తెలిపారు.జ్ఞాపకశక్తి మెరుగుపడి అనుకున్న లక్ష్యాలను చేరగలుగుతామని తెలిపారు. ప్రతిరోజు యోగా, ధ్యానం చేయడం వల్ల ఎంతగానో ఉపశమనం లభిస్తుందన్నారు.అనుకున్న లక్ష్యాలు చేరగలుగుతామన్నారు.ఇంటర్మీడియట్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ రిటైర్డ్ అధికారి సుహాసిని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మన దేశంలో ధ్యానం,యోగాలకు అత్యంత ప్రాధాన్యత ఉన్నదన్నారు.ధ్యానం చేయడం వల్ల మంచి అనుభూతిని పొందగలుగుతామన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం,సీఐలు, ఎస్సైలు, నిరుద్యోగ అభ్యర్థులు, శ్రీ రామచంద్ర మిషన్ రీజినల్ కోఆర్డినేటర్ గోవర్ధనగిరి, ధ్యానం శిక్షణామసిబ్బంది, పోలీసు అధికారులు,పాల్గొన్నారు.

యువత స్వయంశక్తితో ఎదగాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

యువత స్వయంశక్తితో ఎదగాలని సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు అన్నారు.మండలపరిధిలోని దుపహాడ్ గ్రామంలోని అశోక్‌నగర్‌లో అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గడ్డిపల్లి పీఏసీఎస్ మాజీ చైర్మెన్ మల్లెపల్లి కరుణాకర్, మసనం సత్యం, జడ వీరయ్య, ఎరకలి శేఖర్, మసనం నారాయణ, వెంకన్న, మధు, ఎరకలి సైదయ్య, కోటయ్య, గోపగాని సత్యం, పెద్దపోలు వెంకన్న, పెద్ద సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ -రాజాపేట



మండల కేంద్రానికి చెందిన ఆకిరెడ్డి బాలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబానికి గొంగిడి ఫౌండేషన్ ద్వారా శుక్రవారం రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వరమ్మ శ్రీశైలం, నా గిర్తి రాజిరెడ్డి , పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకర్ల ఉపేందర్, మాడిశెట్టి సత్యనారాయణ, యస్ తిరుమలేష్, ఎర్ర గోకుల జశ్వంత్, ఉపేందర్, బెడిద వీరేశం, ఎల్లయ్య, ఫౌండేషన్ సభ్యులు, తదితరులుపాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మండలంలోని కడప గండి తండాలో ముంబాయికి చెందిన భారత్ వికాస్ పరిషత్ మజాగాన్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ ఆర్థిక సహాయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఆ సంస్థ డైరెక్టర్ శెట్టి మల్లికార్జున రావు, స్థానిక సర్పంచ్ శ్రీమతి కరెంటుతో సాలా శంకర్, స్వామి ప్రణవశుదాన జ్ఞాన తపస్వితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భారత్ వికాస్ పరిషత్ సౌత్ రీజినల్ ప్రెసిడెంట్ కెఎస్‌వీఆర్ ప్రసాద్, మజాగాన షిప్ బిల్డర్స్ లిమిటెడ్ మేనేజర్ ఎం సచిన్ పీ మానే,భారత్ వికాస్ పరిషత్ ప్రాంతీయ పాటరన్ సిహెచ్ హనుమంతరావు,భారత్ వికాస్ పరిషత్ స్టేట్ ప్రెసిడెంట్ పి నరేంద్ర కృష్ణ, జనరల్ సెక్రెటరీ నాగరాజు, గ్రామ వికాస్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, కొమరం భీం బ్రాంచ్ ప్రెసిడెంట్ వెంకటేశం,పంచాయతీ కార్యదర్శులు బి వెంకటేశం,ఎం సత్యం, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్ శంకరయ్యకు పరామర్శ

నవతెలంగాణ- ఆలేరుటౌన్



హైదరాబాదంలోని పీర్జాధిగుడ శ్రీకర్ హాస్పిటల్లో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి పొందుతున్న ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్యను శనివారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గౌడ్ , మాజీ ఇన్‌చార్జ్ సర్పంచ్ దాసి సంతోష్ , గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి ,కౌన్సిలర్ బేతి రాములు ,కొలుపుల అరినాద్ ,పాశికంటి శ్రీనివాస్ ,పత్తి వెంకటేష్ ,కూతాటి అంజన్ కుమార్ ,దయ్యాల సంపత్ ,ఆలేటి అజయ్ , పీఈటీ గడసంతుల మధు, తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



బార్ అసోసియేషన్ నూతన కమిటీ మండల కేంద్రంలో శుక్రవారం కోర్టు ఆవరణలో బాడీ ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఎలక్షన్ అధికారి తుంగ హరికృష్ణ, శ్రీహరి ఆధ్వర్యంలో నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రావుల రవీందర్ రెడ్డి, డప్పు వీరాస్వామి ఉపాధ్యక్షుడిగా, గొట్టిపాముల సాయి కృష్ణ జెనరల్ సెక్రెటరీ గా, ఎర్రగుంట్ల కిరణ్ జాయింట్ సెక్రటరీ గా, బోయిని హన్మంతు కోశాధికారి గా, సంతోష గేమ్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ గా, సిహెచ్ ఎండి చంద్ పాష ఎక్జిక్యూటివ్ మెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

శ్రీ కనక దుర్గా దేవి ఆలయ శాశ్వత సభ్యునిగా నాగరాజు

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు పట్టణానికి చెందిన ఐతా నాగరాజు గుప్తా శ్రీ కనకదుర్గ దేవి దేవస్థానం శాశ్వత సభ్యునిగా 10 వేల 016 చెల్లించి శాశ్వత ఆహ్వానితులుగా సభ్యత్వాన్ని , ఆలయ ప్రాంగణంలో ,ఆలయ కమిటీ చైర్మెన్ కొలుపుల హరినాథ్‌కు అందజేశారు. అంతకుముందు ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆలేటి రంగన్న పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొల్లేటి నాగభూషణం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పరీక్షా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలములోనీ బీఎన్ తిమ్మాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ఆ గ్రామ ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి పదోతరగతి పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీచేశారు. విద్యార్థులు అందరికి ప్రధానోపాధ్యాయులు హాల్ టికెట్స్ అందజేశారు. ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి 10 జీపీఏ ర్యాంకు సాధించి జిల్లాలో గ్రామానికి మొదటి ర్యాంకు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ చైర్మెన్ ఉడత మహేందర్, ప్రధానోపాధ్యాయులు యాకూబ్ చారి, అధ్యాపకులు పాల్గొన్నారు.



విద్యాభివృద్ధికి దివిస్ సహకారం అభినందనీయం

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్



ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, విద్యాభివృద్ధి కోసం దివిస్ చేస్తున్న సహకారం అభినందనీయమని పెద్ద కొండూరు గ్రామ సర్పంచ్ కాయితి రమేష్ అన్నారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రహరి గోడ పెయింటింగ్ కోసం రూ.3.42 లక్షలు సిఎస్ఆర్ నిధులు కేటాయించారు. పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బద్దం కొండల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, విద్యా కమిటీ చైర్మెన్ సంజీవ దశరథ, దివిస్ సిఎస్ఆర్ ఇన్చార్జ్ వల్లూరి వెంకటరాజు, సాయి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

చేనేత పారిశ్రామిక మహాసభ

నవతెలంగాణ -భువనగిరి



చేనేత కార్మికులు అధునాతన డిజైన్లతో వస్త్రములు తయారు చేయాలని సంఘ అధ్యక్షులు గర్దాసు బాలయ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు భువనగిరి చేనేత పారిశ్రామిక సహకార సంఘంలో 70వ వార్షిక, 63వ సాధారణ మహాసభ సంఘం అధ్యక్షులు శ్రీ గర్దాసు బాలయ్య వారి అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో 2022-23 వార్షిక నివేదిక పారిశ్రామికుల ముందు ప్రవేశపెట్టారు.. దీనికి పారిశ్రామికులు చప్పట్లతో ఆమోదం తెలిపినారు. ఈ మహాసభలో మాజీ చైర్మెన్ గర్దాసు సుదర్శన్ , సంఘ కార్యదర్శి శ్రీ ఎలగందుల కరుణాకర్, సంఘ డైరెక్టర్లు అందే కృష్ణ, ఏలే నరసింహ,కస్తూరి శ్రీనివాసు, తరందాసు బాలయ్య, కూరపాటి భద్రమ్మ ,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ -భూదాన్‌పోచంపల్లి

డ్రెయినేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శినెలకుంటి జంగయ్య కోరారు. మండలంలోని కనుముక్కల గ్రామంలో శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 రోజుల క్రితం డ్రైనేజీలో మురుగునీరు పోవడం లేదని తొవ్వి వదిలేసారని దానివల్ల ఉదయం సాయంత్రం సమయంలో చాలా దుర్వాసన వస్తుందని తెలినారు. దీనివల్ల కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే స్పందించి డ్రెయినేజీ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి ,మంచాల మధు,మాజీ సింగల్ విండో డైరెక్టర్ దేవరపల్లి సుధాకర్ రెడ్డి, పాండురంగ రెడ్డి, జనార్దన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాములు, నిర్మల, తదితరులు పాల్గొన్నారు..



మడిగెల వేలం వాయిదా పై సమీక్ష ...

ఉసేత్తని పాలకవర్గం

- ఒక్క రూపాయి కూడామడిగేలకు ఖర్చు చేయని వైనం
- దాతలు నిర్మించిన మడిగెలు శిథిలావస్థకు చేరువ

నవతెలంగాణ -వలిగొండ



మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీలో మార్చి 27వ తేదీన వేలం పాటలు నిర్వహించగా వాయిదా పడ్డ విషయం తెలిసిందే. శుక్రవారం గ్రామపంచాయతీలో సమీక్షా సమావేశం నిర్వహించి ఏ తేదీన తిరిగి వేలం నిర్వహించాలో పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకుంటామన్న ఎంపీ మాట నీటి మూట లాగే మారింది. వాస్తవానికి మార్చి రెండవ వారంలోని వేలంపాటలు ముగిసి ఏప్రిల్ మొదటి తేదీ నుండి వేలం పాట దక్కించుకున్న వారికి అప్పజెప్పాల్సి ఉంది. ముచ్చటగా మూడోసారి వేలం పాటలు వాయిదా పడ్డప్పటికీ వసూలైన డబ్బుల్లో ఒక్క రూపాయి కూడా మడిగల అభివృద్ధికి ఖర్చు చేయకపోవడం విశేషం. నవంబర్ 2021 సంవత్సరం మధ్యలో అక్రమంగా వేసిన వేలంపాటలకు ముందు బాకీలు రూ.26 లక్షల గాను 17 లక్షల బాకీలు వదిలేసి మార్చి 2022న తిరిగి వేలం పటేల్ నిర్వహించారు. ఆ వేలం పాటలకు 33 మడిగెలకు గాను 30కి మొదటి డిపాజిట్ , ఇంటి పన్నులు దరఖాస్తు పన్ను మొత్తం కలిపి రూ.15 లక్షల పైన వసూలు చేశారు. వేలం పూర్తయిన తర్వాత అద్దాలకు రిపేర్లు అనగా మీటర్లు ,బండలు, రేకులు, పెయింటింగ్ పూర్తి చేసి అప్పగిస్తామని తెలిపినప్పటికీ డబ్బులు ఖర్చు చేయకుండా ఆ నిధులన్నీ ఇష్టానుసారంగా వాడుకున్నారు. మడిగలు దక్కని వారికి ఇప్పటివరకు వాడుకున్న డిపాజిట్లు అందివ్వలేదు. దాత కుంభం అనిల్ కుమార్ రెడ్డి 17 మడిగలకు 15 లక్షలు వెచ్చించి అద్దలు నిర్మించి గ్రామపంచాయతీకి అప్పజెప్పారు అప్పటినుండి ఇప్పటివరకు వాటిని అభివృద్ధి చేయడంలో పాలకవర్గము చర్యలు చేపట్టలేదు 2002 23 ఆర్థిక సంవత్సరం మధ్యలో 13 మంది అద్దాలు కేటాయించారు. వారి బాకీలు ఐదు లక్షల పైన ఉన్నాయి. మిగతా పది అద్దాలు ఖాళీగా ఉన్నాయి. అదనంగా 10 మడిగెలకు డిపాజిట్ కట్టని వారు పది మందికి పైగా అక్రమంగా ఉంటున్నప్పటికీ వారిపై చర్యలు తీసుకోవడానికి పాలకవర్గం మీనా మేషాలు లెక్కిస్తున్నారు. అక్రమంగా ఉన్నవారు రూ.ఐదు లక్షల వరకు వసూలు చేయాల్సి ఉంది. మొత్తంగా 2021 నవంబర్ ముందు నా బాకీలు కలిపి ఇప్పటివరకు 30 లక్షల వరకు బాకీలు వసూలు చేయకుండా తమకేమీ పట్టనట్లు పాలకవర్గం వ్యవహరిస్తున్నారు పంచాయతీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లనే ఈ దుస్థితి నెలకొంది. పైఅధికారులకు వీటిపై చర్యలు తీసుకోవాలని గతంలో సీపీఐ(ఎం) నాయకులు వినతి పత్రం అందజేసినా స్పందించకపోవడం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం అలసత్వం కనిపిస్తున్నదని ప్రజలు ఆరోపిస్తున్నారు .ఇప్పటికైనా ప్రజల సొమ్ము రికవరీ చేసి ప్రభుత్వానికి అప్పగించే బాధ్యత అధికారులపై ఉన్నదని ప్రజలు విమర్శిస్తున్నారు.

కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలం



- బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఓటు అడిగే హక్కు ఉంది
- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలమని, ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో చర్చకి తీసుకెళ్లాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 12 (అనాజిపురం, నాగిరెడ్డిపల్లి, నందనం, బొల్లెపల్లి , సూరపల్లి , ఆకుతోట బాయి తండా, పచ్చర్ల బోర్డు తండా, రెడ్డి నాయక్ తండ,ఎర్రంబ్ పల్లి,నమత్ పల్లి, తొక్కపురం,సిరి వేణి కుంట) గ్రామాలకు చెందిన కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యేశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతి పల్లెకి అభివృద్ధి, ప్రతి ఇంటికి ప్రజా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రతీసంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు కార్యకర్త ప్రధాన పాత్ర పోషించాలన్నారు.ఆత్మీయ సమ్మేళనాలు నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానాన్ని కార్యకర్తలకు అర్థమయ్యే విధంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్, భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సూబ్బురు బీరు మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ రాజేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ రమేశ్‌గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య సింగిల్ విండో చైర్మెన్ పరమేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ అతికము లక్ష్మీనారాయణ, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్కా కవిత రాఘవేందర్ రెడ్డి, నందనం సర్పంచ్ కడమంచి ప్రభాకర్, సిరివెనీకుంట సర్పంచ్ పడాల అనిత వెంకటేష్, ఎర్రంబెల్లి సర్పంచ్ గాదె యశోద, తుక్కపురం సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి, ఆకుతోట భాయి సర్పంచ్ చక్రమ్మ రెడ్డి నాయక్ తండ సర్పంచ్ మంజు నాయక్, పచ్చర్ల బోర్డు తండా సర్పంచ్ రెడ్డి నాయక్, సూరపల్లి సర్పంచ్ బొడ్డు లక్ష్మి, చందుపట్ల సింగిల్ విండో మాజీ చైర్మన్ బలుగూరి మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుధాకర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు జనగాం పాండు, నీలటం ప్రకాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నాగారం అంజయ్య

- ఉపాధ్యక్షులుగా సోమయ్య ఎన్నిక



నవతెలంగాణ -భువనగిరి

భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నాగారం అంజయ్య విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి బబ్బూరు హరినాథ్ పై 5 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఉపాధ్యక్షుడిగా కుక్కదువ్వు సోమయ్య సమీప ప్రత్యర్థి కలకుంట్ల విజయ పై భారీ విజయాన్ని నమోదు చేశారు. అధ్యక్షులుగా పోటీ చేసిన నాగారం అంజయ్య కు 53 ఓట్లు రాగా బబ్బురి హరినాద్ కు 48 ఓట్లు వచ్చాయి. సాగర్ కు 12 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షులుగా పోటీ చేసిన కుక్కదూవు సోమయ్యకు 61 ఓట్లు రాగా కలకుంట్ల విజయకు 52 ఓట్లు వచ్చాయి. ప్రధాన కార్యదర్శిగా చింతల రాజశేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా కె మల్లేశం, కోశాధికారిగా చేకూరి ఐలయ్య, ఆటల కార్యదర్శిగా ఆకుల మల్లేష్, కల్చరల్ సెక్రటరీగా బొల్లెపల్లి కుమార్ లు అంతకు ముందే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బొబ్బల కేశవరెడ్డి, గొట్టి పాముల బాబురావు, నక్కల మల్లేష్, జూకంటి రవీందర్, విజయభాస్కర్ రెడ్డి, గజ్జల రవీందర్ రెడ్డి, లింగారెడ్డి, నరసింహ యాదవ్, ఆకుల ఆంజనేయులు, సీనియర్ న్యాయవాది వేముల అశోక్,కల్లూరి రవీందర్ రెడ్డి,పాశం శ్రీధర్ ఇస్మాయిల్, చందుపట్ల రజినీ, కొల్పుల హరిప్రియ,శారద,రేణుక గొట్టిపర్తి భాస్కర్ గౌడ్ తదితరులు ఉన్నారు. ఎన్నికల అధికారిగా నాయకం రమేష్ వ్యవహరించారు. న్యాయవాదులు జగన్మోహన్ రెడ్డి, కిరణ్ లు సహాయాధికారులుగా వ్యవహరించారు. ఎన్నికైన నాయకులను ఘనంగా సన్మానించారు.

బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా శోభన్ బాబు, మొగులయ్య

రామన్నపేట : రామన్నపేట బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం బార్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. ఎన్నికల అధికారిగా న్యాయవాది బాసరాజు అశోక్ కుమార్ వ్యవహరించారు. అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వంతంగి శోభన్ బాబు, ఉపాధ్యక్షులుగా యేళ్ళ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి మొదలయ్య, సహాయ కార్యదర్శిగా బి దినేష్ కుమార్, కోశాధికారి గా నోముల స్వామి, లైబ్రేరియన్, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కార్యదర్శిగా సంగిశెట్టి బాలరాజు, కార్య వర్గ సభ్యులుగా యాదాసు యాదయ్య, గుంటోజు కనకాచాలి, దంతూరి సత్తయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పి అశోక్ కుమార్, యాపాల కృష్ణారెడ్డి, కాంపాటి యాదగిరి, దూసర్ల నరేంద్రరావు, జినుకల ప్రభాకర్, ఉయ్యాల అనుమంతు గౌడ్, ఎంఏ మజీద్,పాల్వంచ జగతయ్య, గాలి లింగయ్య, కేమ రామదాసు, మామిడి వెంకటరెడ్డి, కొండూరు బాలరాజు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు.



డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని ధర్నా



నవతెలంగాణ -ఆలేరుటౌన్

అర్హులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని కోరుతూ కౌన్సిలర్ శమంతారెడ్డి ఆధ్వర్యంలో దరఖాస్తుదారులు శుక్రవారం తహసీల్దార్‌కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఇండ్లు రాని మహిళలు తహసీల్దార్ రామకృష్ణతో వాగ్వివాదానికి దిగారు. తహసీల్దార్ మహిళలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. తహసీల్దార్‌కు తిరిగి మరోసారి మహిళలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, గ్రంథాలయాల డైరెక్టర్ బాలస్వామి, తునికి దశరథ,పత్తి వెంకటేష్,మొర్తాల రమణారెడ్డి పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి కాంగ్రెస్‌ను ఆదరించాలి

- వరంగల్ డిక్లరేషన్ పగడ్బందీగా అమలు చేస్తాం
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య

నవతెలంగాణ- రామన్నపేట

దేశ, రాష్ట్ర ప్రజలు ప్రశాంతంగా ఉండాలన్న, పేదల అభ్యున్నతి జరగాలన్న, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆదరించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని సంజీవయ్య నగర్, బీసీ కాలనీలలో హత్ సే హత్ జూడో పాదయాత్ర స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. నియోజకవర్గంలో డబుల్ బెడ్రూంలో ఇండ్ల ఊసే ఎత్తలేదు అన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన తల్లి అని ఆమెను రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించాలన్నారు. రాహుల్ గాంధీ వరంగల్ లో చేసిన డిక్లరేషన్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలులో పెడుతుందన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రూపాయల



పంట రుణ మాఫీ, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాల్వే ర్ అశోక్, పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, బోయపల్లి మల్లేశం, మండల కిసాన్ సేల్ అధ్యక్షులు మొహమ్మద్ ఎజాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుకు శివ, మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సంగిశెట్టి బాబు, మండల కాంగ్రెస్ నాయకులు అయ్యాడం నర్సిరెడ్డి, నంగునూరు యాదయ్య, నోముల లింగస్వామి, మహేశ్వరం అశోక్, మొహమ్మద్ సలీం, గాదె నరసింహ, మొహమ్మద్ ఇంతియాజ్, నరసింహ, సోమయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి 13 తేదీ వరకు పదోతరగతి పరీక్షలు

- డీఈఓ కె.నారాయణరెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఈ నెల 3నుంచి 13వ తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పదోతరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు భువనగిరి డీఈఓ కే.నారాయణరెడ్డి శుక్రవారం విలేకర్లకు తెలిపారు. సైన్స్ ప్రథమ భాష పరీక్షను ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో పదవ తరగతి 267 పాఠశాలలు ఉన్నట్లు, పదవ తరగతి పరీక్షలకు 8987 మంది విద్యార్థులు, ప్రయివేటు 74 మంది మొత్తంగా 9061 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలు 51, పరీక్షల నిర్వహణ కొరకు చీఫ్ సూపరింటెండెంట్లు 51, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు 51, ఇన్విజిలేటర్లు 606 మందిని నియమించినట్లు తెలిపారు. పరీక్షల పరిశీలనకు ఫ్లయింగ్ స్క్వాడ్స్ నాలుగు బృందాలు, అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీటీవీ కెమెరాలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పదవ తరగతి గతంలో మాదిరిగా 11 పేపర్లు కాకుండా ఆరు పేపర్లు మాత్రమే ఉన్నట్టు తెలిపారు. పరీక్ష రోజున ఉదయం 8:30 పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. 9: 35 తర్వాత విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడుతున్నారు. ప్రథమ భాషా, ద్వితీయ భాష గణితం, సాంఘిక శాస్త్రం పరీక్ష రోజులలో ఆబ్జెక్టివ్ ప్రశ్న పత్రం చివరి 30 నిమిషాలలో ఇవ్వబడునున్నట్టు చెప్పారు. ఆంగ్లం పరీక్ష రోజు ప్రశ్నా పత్రములతో పాటు ఆబ్జెక్టివ్ ప్రశ్న పత్రం ఇవ్వనున్నట్లు, భౌతికశాస్త్రం జీవశాస్త్రం చివరి 15 నిమిషాలలో ఆబ్జెక్టివ్ ప్రశ్న పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలోని సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దన్నారు. విద్యార్థులు పాఠశాల యూనిఫామ్స్‌తో పరీక్షకు అనుమతిఉండదన్నారు. పరీక్ష నిర్వహన సిబ్బంది తప్ప ఇతరులు ఎవరు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరన్నారు. కలెక్టర్ సూచన మేరకు పరీక్షలు నిర్వాహణపై విద్యాశాఖ తో పాటు సంబంధిత శాఖలు (మెడికల్, విద్యుత్ ,పోలీస్, పురపాలక ,ఆర్టీసీ, పంచాయతీరాజ్) అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాలలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా సమయంలో అన్ని జిరాక్స్ కేంద్రాలు మూసివేయబడాలని, పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులైన మంచినీరు, లైటు ,ఫ్యాన్లు, టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సమయానికి చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకునేటట్టు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా హాజరు కావాలన్నారు. పేపర్ల సంఖ్య సమయాలను గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- వ్యకాస జాతీయ కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహా

నవతెలంగాణ- ఆలేరురూరల్



ఉపాధి చట్ట పరిరక్షణ కోసం, బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని , ఏడాదికి సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని ఈ నెల 5న చలో తలపెట్టిన ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో పటేల్ గూడెం గ్రామంలో పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల కాలంలో మోడీ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తూ, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ వ్యవసాయ కూలీల రైతుల కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించి సాధించుకున్న అనేక చట్టాలను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ఉపాధి చట్టాన్ని ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కొత్త జీవోలు తెస్తూ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు గ్యార విజయ, కోయ రమ్య తోపాటు గ్రామ నాయకులు పులిగం యాదిరెడ్డి, బండ శ్రీనివాస్, గ్యార అశోక్, గ్యార ఎల్లయ్య, గ్యార ఊర్మిళ, ఎమోలియా, కోమలత, రేణుక అండాలు, అంజమ్మ ,లక్ష్మి , విమల గ్యార పోశయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మత రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

- 14 నుండి ఇంటింటికి సీపీఐ ప్రచార జాతాలను ఆదరించండి
- సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీ రాములు

నవతెలంగాణ-భువనగిరి



బీజేపీ మత రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడుదామని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. ఆ పార్టీ మండలం , పట్టణ కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో ఉడుత రాఘవులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలపై మత రాజకీయాలను ప్రేరేపిస్తున్నదన్నారు. దేశ సమగ్రత సమైక్యత కోసం ప్రజలు సమాయత్తం కావాల్సిన అవసరం ఏర్పడిందనానరు. బిజెపి మతరాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా సీపీఐ ఇంటింటికి ఈ నెల14 నుండి విస్తృతంగా ప్రచార జాతాలను నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తామని తెలిపారు. యాదాద్రి జిల్లాలో 17 మండలాలలో సీపీఐ ఇంటింటికి ప్రచారాన్ని కొనసాగించేందుకు సన్నద్ధం కావాలని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్, మండల సహాయ కార్యదర్శి గుండ్ల లక్ష్మయ్య , పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, కార్యవర్గ సభ్యులు ఉడుత రాఘవులు, చింతల పెంటయ్య కౌన్సిల్ సభ్యులు మరిపెల్లి రాములు, చిక్క బిక్షపతి, బబ్బురినందు, కోట శంకర్, రాసాల పెంటయ్య లు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

మండలములోని చందుపట్ల సంఘము పరిధిలోని బండసోమారం గ్రామ రైతు సభ్యురాలు ఏపూరి యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబ వారసులకు రూ.30వేలను సంఘం సభ్యుల డివిడెండ్ నిధి నుండి అధ్యక్షులు మందడి లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎలిమినేటి మల్లా రెడ్డి , డైరెక్టర్లు భూర్గు సౌజన్య, నల్ల లక్ష్మీ , పెద్దింటి మల్లా రెడ్డి ,సంఘ సిబ్బంది సీఈఓ దంతూరి.నర్సింహ్మా , ముస్కు నవీన్ కుమార్ రెడ్డి, సంఘము సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని దీక్ష

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నియోజకవర్గ కేంద్రంలోని రైల్వే గేట్ వద్ద, అసంపూర్తిగా నిలిచిపోయిన అండర్ పాస్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని మాజీ ఎంపీ బూర నరసయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పివి శ్యామసుందర్రావు, రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ తో కలిసి బీజేపీ చేపట్టిన దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ , వట్టిపల్లి శ్రీనివాస్, రాఘవుల నరేందర్ , చీరిగే శ్రీనివాస్ , బడుగు జహంగీర్, పట్టణ కౌన్సిలర్ సంగు భూపతి, దూసరి రాఘవేంద్ర, ఎసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సముద్రల శ్రీనివాస్ , తునిక దశరథ , బందెల సుభాష్ , కామిటికారి క్రిష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు అప్పం పెంటయ్య సతీమణి అప్పం రాధమ్మ మృతి చెందడంతో శుక్రవారం ఆమె భౌతిక కాయానికి కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్, రామన్నపేట మండల అధ్యక్షుడు సిరిగి రెడ్డి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు మందడి శ్రీనివాస్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం గ్రామ శాఖ అధ్యక్షుడు సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, నల్ల వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు మిర్యాల మల్లేష్, వెంకటేష్, జగదీష్, పున్న శ్రీనివాస్ చనగోని రాజశేఖర్, వంటపాక సతీష్, పందిరి సతీష్, మాచర్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న భూనిర్వాసితుల ఆందోళన

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న యాదగిరిగుట్ట మండలం లప్పనాయక్ తండ గ్రామ ప్రజలు చేస్తున్న ఆందోళన శుక్రవారం16వ రోజు కొనసాగింది. ఆర్అండ్ అర్ ప్యాకేజీ ఇవ్వాలని, ఇండ్లు, భూములకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, మోహన్, దసిరం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ అనర్హత దుర్మార్గం

- ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

నవతెలంగాణ-భువనగిరి

రాహుల్‌గాంధీ లోక్ సభ సభ్యునిగా అనర్హున్ని చేస్తూ నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని మునిసిపల్ మాజీ చైర్మెన్‌బర్రె జహంగీర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ అన్నారు. శుక్రవారం ఎన్ఎస్‌యుఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ అనర్హత వేటును నిరసిస్తూ బాబు జగ్జీవన్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. భారత్ జోడో యాత్ర విజయవంతం కావడంతో బీజేపీ మోడీ అమిత్ షా గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. అదాని వ్యవహారం, బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల దృష్టిని మళ్లించచడానికి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా రాహుల్ గాంధీ అనర్హత అంశాన్ని తెరపైకి తెచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ఉపాధ్యక్షులు చేడే అంబేద్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు సురుపంగ చందు, గడ్డమీది నిఖిల్, కార్యదర్శులు రేగు రమేష్, రవీందర్ నాయక్, రాచకొండ భార్గవ్, బోనగిరి ఉపేందర్, పాండాల శరత్, ఎండి మసూద్, శానూర్, సాయి నిఖిల్, జగదీష్, మణికంఠ, వినయ్, కొండోజు సాయి, మనోహర్, తేజ పాల్గొన్నారు.



పరీక్షలు ప్రశాంతంగా రాయాలి

- సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, పున్న జగన్మోహన్

నవతెలంగాణ -రామన్నపేట

పదవ తరగతి విద్యార్థులకు ఇది ముఖ్యమైన బోర్డు ఎగ్జాం, ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు పున్న జగన్మోహన్, బీఆర్ఎస్ బీసీ విభాగం మండల అధ్యక్షులు కూనూరు ముత్తయ్య, మాజీ సర్పంచ్ రాపోలు నరసింహ సూచించారు. శుక్రవారం మండలంలోని సిరిపురం గ్రామ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడుకోలు వేడుకను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కూనూరు ముత్తయ్య సమకూర్చిన ఎగ్జామినేషన్ పాడ్, పెన్నులు, ఇతర సామగ్రిని పదవ తరగతి విద్యార్థులకు అందజేశారు. పిఎసిఎస్ వైస్ చైర్ పర్సన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి విద్యార్థులకు ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సిరిపురం పాఠశాలకు ప్రత్యేకమైన పేరుందని, ఇక్కడి విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తెచ్చారని వారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ సత్యనారాయణ మాట్లాడుతూ సిరిపురం గ్రామంలో చాలామంది దాతృత్వం కలిగిన వారు ఉన్నారని, పాఠశాలలో అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారన్నారు. చావలి లక్ష్మి సుబ్రహ్మణ్యం



పౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం 25 మంది విద్యార్థులకు నగదు బహుమతి అందుతుందన్నారు. నేషనల్ స్కాలర్షిప్ కూడా విద్యార్థులు పొందుతున్నారని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులు, పదో తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి, సిరిగి రెడ్డి నర్సిరెడ్డి, బండ శ్రీనివాస్ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు గోవర్ధనా చారి, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుడు ఉద్యోగ విరమణ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పురపాలక సంఘ కార్మికులు బుచ్చాల మైసయ్య, లైన్ మెన్ పదవి విరమణ శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ ఎన్నబోయిన ఆంజనేయులు, కమిషనర్ బి. నాగిరెడ్డి వారికి సన్మానం చేసి ఆత్మీయ వీడ్కోలు పలికి వారిని ప్రభుత్వ వాహనంలో ఇంటికి పంపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, నీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

పీఏసీఎస్ అభివృద్ధి కృషి చేస్తాం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ప్రాథమికవ్యవసాయ సహకార సంఘాన్ని అభివృద్ధి పరచడంలో రైతులసహాయ సహకారాలు అందించడంలో సంఘం భవనాన్ని ఏర్పాటు చేసుకున్నామని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి సంఘం చైర్మెన్ కందాల భూపాల్ రెడ్డి అన్నారు శుక్రవారం పీఏసీఎస్ సర్వసభ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఎరువులు విత్తనాలు పంట రుణాలు సౌకర్యాలు కల్పిస్తూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు అందుబాటులో సహకార సంఘాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు.గడిచిన యాసంగి లో రైతుల వద్ద నుండి సుమారు రెండు లక్షల నలభై వేల ధాన్యం సేకరణ ద్వారా సుమారు 50 కోట్ల టర్నవర్ విత్తనాల అమ్మకం ద్వారా 15 కోట్లురైతులకు 4.5 కోట్లు రుణాలు అభివృద్ధి పథంలో ముందుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ రైతు సమయమన సమితి కన్వీనర్ రావుల శేఖర్ రెడ్డి జిల్లా డైరెక్టర్ గోరంటి శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ సామ రవీందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేష్ గౌడ్, డైరెక్ట్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి నల్ల కృష్ణమ్మ రామసాని చంద్రశేఖర్ రెడ్డి సిద్ధగోని రాజ మల్లేష్ గౌడ్ కంబాలపల్లి సత్తయ్య కూసుకుంట్ల అలివేలు మంగ ఏనుగు శ్రీనివాసరెడ్డి ఎడ్ల సహదేవ్ సీఈవో బాల్రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ- రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 234వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకి, చల్లూరి చిన్నపోచయ్య, కటకం ప్రశాంత్, వడ్లకొండనారాయణ, రాసురి కనకయ్య, సామల భాస్కర్ , బల్ల నరహరి, కటకం సంతోష్, కలకుంట్ల కొమురయ్య , కుందనపల్లి రాజు, గోళి కిరణ్ , బొమ్మ నరేష్, కటకం నగేష్, కటకం గణేష్ ,గోట్టిపాముల శ్రీనివాస్, గుర్రం సిద్దిరాములు, లెల్లెపాటి పాపిరెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రవణ్, ఎంపిటిసి రేణుక పెంటయ్య గౌడ్, ప్రవీణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులకు 'డబుల్' ఇండ్లు కేటాయించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

పట్టణంలో ప్రభుత్వపరంగా డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో 1533 మంది అర్హులుగా గుర్తించిన వారికి ఇండ్లు కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఏవో నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లగురుగుల రఘుబాబు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి పడిగెల ప్రదీప్ ఉన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు అంగడినాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో యాదగిరి, మహంకాళి సురేష్, గౌలికార్ నర్సింగ్, తోర్రీ సురేష్, మిట్టపల్లి లల్లు, మహేశ్, మహ్మద్ అజమ్ పాల్గొన్నారు.

ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

నవతెలంగాణ-ఆలేరురూరల్ .

మండలంలోని శర్భనాపురం గ్రామంలో తహసీల్దార్ రామకృష్ణ శుక్రవారం పాఠశాల ఆవరణ ముందు ఘనంగా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డమీది నరేష్, పంచాయతీ కార్యదర్శి కనకరాజు, అంగన్వాడి టీచర్ యాదలక్ష్మి ,వార్డు సభ్యులు వీఆర్ఏ రామచందర్ ,గ్రామస్తులు యాదగిరి, అశోక్ ,మల్లమ్మ ,రామ నర్సమ్మ, మంగ తదితరులు పాల్గొన్నారు.

షర్మిలమ్మను అరెస్టు చేయడం సరికాదు

నవతెలంగాణ-ఆలేరురూరల్

పేపర్ లీకేజీ వ్యవహారంలో టీఎస్పీఎస్సీ భవన్ ముట్టడికి వెళ్తున్న వైఎస్సార్ టీపీ అధినేత్రి షర్మిలమ్మను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరి కాదని ఆ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గ్యార నరేష్ మండిపడ్డారు. శుక్రవారం మండలంలోని మంతపురి గ్రామంలో ఆయన మాట్లాడుతూ నియంతృత్వ పాలనలో నిరుద్యోగులకు ఉపాధి లేక రోడ్ల పాలవుతుంటే కనీసం ఒకటంటే ఒకటి ఉద్యోగం నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ప్రశ్నించే గొంతులను అరెస్టులు చేస్తూ హౌస్ అరెస్టులు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాగల విజయ్ ,షేక్ జెనీ మీ యా, పురుషోత్తం ,కుమారస్వామి, ప్రసాద్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-గుండాల

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని పెద్దపడిశాల గ్రామ రైతులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మధ్య దళారులతో మీలాకత్ అయి వివాదాస్పద వ్యవసాయ భూములలో రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సదరు రైతులు భూమి దగ్గర లేని సమయంలో అక్రమార్కులకు అనుకూలంగా తప్పుడు నివేదికలు రాస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అతని అక్రమాలపై క్షేత్రస్థాయిలో విచారించి శాఖ పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు,పెద్ద పడిశాల గ్రామం మాజీ ఉప సర్పంచ్ పోతరబోయిన అంజయ్య, సీపీఐ (ఎం) మండల కమిటీ సభ్యులు ఎండి ఖలీల్,మల్లెబోయిన బాలయ్య,నోముల శ్రీనివాస్,శాఖపురం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ప్రచారాలు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండల పరిధిలోని గోపరాజు పల్లి సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర సత్తిరెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గ్రామానికి నాలుగేండ్ల నుండి చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక అఖిలపక్షం నాయకులు మా మీద అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. అది అవాస్తవమని ఖండించారు. ఇప్పటివరకుగ్రామ పంచాయతీని రెండు కోట్లతో అభివృద్ధి పరచామని తెలిపారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణం, సీసీరోడ్లు, స్కూలు ప్రహరీ గోడలు, గేట్లు, వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేశామన్నారు. మిగిలి ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం త్వరలోనే చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎన్నాళ్ళ ఐలయ్య, వార్డు సభ్యులు చిల్లర స్వామి, మర్రి వెంకటమ్మ, కో ఆప్షన్ నెంబర్ సంగిశెట్టి చంద్రయ్య, మాజీ సర్పంచ్ సంగిశెట్టి లక్ష్మమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

పోషణ పక్వాడ సభ

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని మందనపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్వాడి టీచర్ సుంచు రాజమణి పోషణ పక్వాడ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ కార్యదర్శి మహేందర్ ,ఉప సర్పంచ్ జంపాల సత్యనారాయణ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కో ఆప్షన్ సభ్యులు అన్నం సిద్ధులు, ఆశ కార్యకర్త భేతి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

యూత్ సభ్యుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలపరిధిలోని ముక్కుడుదేవులపల్లి గ్రామంలో పది రోజుల కింద యంగ్‌స్టార్ యూత్ క్లబ్ ఉయ్యాలవిజయ్ అనారోగ్యంతో మృతి చెందడంతో విజయ్ కుటుంబానికి యంగ్ స్టార్ యూత్ క్లబ్ సభ్యులు శుక్రవారం విరాళాలు వేసుకున్నారు.మృతుని కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అక్షర ఫౌండేషన్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

అక్షర ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టేకుమట్ల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి అన్నారు.శుక్రవారం అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్షాప్యాడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ ప్రతినిధి ఉప్పు నాగయ్య, పాఠశాల ఉపాధ్యాయులు రామలింగారెడ్డి, పీఈటి మల్లేష్,పద్మ,లీల, శోభాబాయ్, జయమ్మ, అన్నపూర్ణ, అరుంధతి,ఉపేందర్, రెడ్యానాయక్,నవీన్ పాల్గొన్నారు.



హరితహారం చెట్ల నరికివేత

నవతెలంగాణ-చివ్వెంల

క్రషర్ మిల్లులోకి విద్యుత్ సౌకర్యం కోసం అడ్డుగా ఉన్నాయనే నెపంతో హరితహారం కిందనాటిన మొక్కలను క్రషర్ మిల్ యజమాని నరికి వేసిన సంఘటన శుక్రవారం సూర్యనాయక్‌తండా గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..సూర్యానాయక్‌తండా శివారులో హరితహారం కార్యక్రమం కింద శ్రీరాంసాగర్ (ఎస్సారెస్పీ)కాల్వ వెంట మొక్కలు నాటారు. పంచాయతీ రాజ్,ఉపాధిహామీ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, విద్యుత్ శాఖ అధికారులకు ఎవరికి సమాచారం ఇవ్వకుండా సుమారు 126 చెట్లను నరికి, 17 మొక్కలను పాక్షికంగా కొట్టివేశారు.శుక్రవారం విధులకు వెళ్లిన పంచాయతీ కార్యదర్శి విషయం గమనించి మండల అధికారులకు తెలియజేశారు.క్రషర్ మిల్ యజమాని హరితహారం కింద నాటిన మొక్కలు తొలగించడం ఇది రెండోసారి.గతంలో కూడా ఇలానే హరిత హారం మొక్కలను నరికివేసి ఎటువంటి చర్యలు లేకుండా తప్పించు కున్నా రనే ఆరోపణలు ఉన్నాయి.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అనుమతులు లేకుండా హరితహారం మొక్కలను నరికి వేసిన యజమానిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. నరికి వేసిన మొక్కలను ఎంపీడీఓ లక్ష్మీ, ఏపీఓ నాగయ్య, పంచాయతీ కార్యదర్శి అరవింద్ పరిశీలించారు.నరికి వేసిన మొక్కల విలువ సుమారు రూ.6,64,000 ఉంటుందని తెలిపారు.ఇలాంటి సంఘ టనలు మళ్ళీ జరగకుండా అధికారులు కఠినచర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకర పరిస్థితులు నెలకొంటాయని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు.స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆమె స్వచ్ఛ మషాల్ మార్చ్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు.తడి,పొడి,హానికరమైన చెత్తను వేరుచేసి మున్సిపల్ ట్రాక్టర్,ఆటోలకు ఇవ్వాలని కోరారు.నిషేధిత ప్లాస్టిక్ బ్యాగులను కాకుండా జ్యూట్ బ్యాగులు,సంచులను వాడాలన్నారు.ఈ సందర్భంగా అందరిచేత ఆమె ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ జీకేడీ.ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మస్కాపురం సురేష్, టీఎంసీ శ్వేత, మహిళా సంఘల సభ్యులు,కళాశాలలు,పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

సకాలంలో రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కాపుగల్లు పీఏసీఎస్ చైర్మెన్ నంబూరి సూర్యం అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని కాపుగల్లు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి గోదాం నిర్మాణం చేపట్టామని తెలిపారు. అదేవిధంగా సహకార సంఘం ఇస్తున్న స్వల్పకాలిక, దీర్ఘకాళిక రుణాలు చిరు వ్యాపారులకు, చేతిపని వారికి స్వయం ఉపాధి ద్వారా రుణాలిందించామన్నారు. ప్రభుత్వం అందించే లక్ష రూపాయల లోపు రుణమాఫీని సకాలంలో రైతుల ఖాతాలలో జమ చేయాలని కోరారు.సమావేశానికి పాలకవర్గ సభ్యులు నల్లూరి రమేష్, గుండెబోయిన వీరబాబు, ముత్తవరపు వీరయ్య మార్తి లక్ష్మీనర్సయ్య, బాలెబోయిన వెంకటేశ్వర్లు, ఎజండ్ల సులోచన, జిల్లా వెంకటేశ్వర్లు,మల్లెల ఆదినారాయణ, మల్లెల రోశయ్య , పోలంపల్లి అచ్చమ్మ, కాపుగల్లు, రెడ్లకుంట గ్రామాల రైతులు ఉన్నం హనుమంతరావు, కాసాని రామారావు, మల్లెల పుల్లయ్య,ఊదర గోపయ్య నర్రా వేణు,ఎజండ్ల లక్ష్మినారాయణ,ముత్తవరపు అప్పారావు, వెల్ది రామచంద్రరావు, మల్లెల బ్రహ్మయ్య, చల్లకొండ,అలాగే సంఘ సీఈఓ షేక్ జానిమియా, సిబ్బంది పాల్గొన్నారు.





తెలంగాణ దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సీఎం కేసిఆర్ నేతృత్వంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు.మండలపరిధిలోని అనాజిపురం, దోసపహడ్, నాగులపహాడ్ గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మంత్రి చొరువతో మండలంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు.ప్రతివీధికి సీసీ రోడ్డులు వచ్చాయన్నారు.ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ మాట్లాడుతూ మండలంలో గత ప్రభుత్వాలు విస్మరించిన అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.మంత్రి అధికారంలోకి రాగానే దోసపహాడ్-నాగులపహాడ్ గ్రామాల మధ్య గల బ్రిడ్జిని నిర్మించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జగన్, నర్సయ్య, సర్పంచులు చెన్ను శ్రీనివాసరెడ్డి, సుధాకర్, రాయిలి లక్ష్మి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కొండ జానకిరాములుగౌడ్, నాయకులు గుర్రం అమృతరెడ్డి, ఆవుల అంజయ్య, నిరంజన్‌రెడ్డి, కుర్రి శ్రీను, మచ్చ బక్కయ్య, ఒగ్గు సతీష్ పాల్గొన్నారు.



మున్సిపాలిటీ బడ్జెట్ 40.18 కోట్లు

నవతెలంగాణ కోదాడరూరల్

పట్టణంలోని మున్సిపాలిటీకి సంబంధించిన బడ్జెట్‌ను 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.40.18 కోట్లుగా నిర్ణయించారు.ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని ఫంక్షన్‌హాల్‌లో చైర్‌పర్సన్ వనపర్తి శిరీష అధ్యక్షతన జరిగిన మున్సిపాలిటీ ప్రత్యేక సమావేశంలో పాలకవర్గ సభ్యులు అధికారులు రూపొందించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు.మున్సిపాలిటీ మొత్తం ఆదాయం రూ.40.18 కోట్లు కాగా, మొత్తం వ్యయం కూడా అంతే వుండడం గమనార్హం. బడ్జెట్ ప్రతిపాదనలలో గ్రీన్ బడ్జెట్ కింద రూ.2.30కోట్లు, అభివృద్ధి పనుల నిర్మాణాలకు రూ.3.85 కోట్లు, పారిశుధ్య పనులకు రూ.2.37కోట్లు, విద్యుత్ బిల్లుల చెల్లింపులు రూ. 1.25 కోట్లు, సిబ్బంది జీతభత్యాలకు రూ.6.30 కోట్లు కేటాయించారు.సాదాసీదాగా జరిగిన. ఈ సమావేశంలో మిగిలిన ప్రతిపాదనలకు కూడా సభ్యులు ఆమోదం తెలిపారు.ఈ సమావేశంలో కమిషనర్ మహేశ్వరరెడ్డి, వైస్‌చైర్మెన్ పద్మ, పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతలక్ష్యాలు సాధించాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

విద్యార్థులు విద్యాభ్యాసంతో ఉన్నత లక్ష్యాలు సాధించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కందగట్ల ప్రధానోపాధ్యాయులు వనమా వెంకటేశ్వర్లు తెలిపారు.శుక్రవారం సుధాకర్ ఇరిగేషన్ సహకారంతో అక్షరఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షాసామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్‌సభ్యులు కందాలవెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాజ్యమేలుతున్న అరాచకం

- ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ప్రస్తుతం తెలంగాణలో అవినీతి అరాచకం రాజమలుతుందని తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ విషయంలో ప్రభుత్వం బాధ్యత మరిచి వ్యవహరిస్తుందన్నారు.ఈ కేసును సీబీసీఐ డీకి అప్పగించాలన్నారు.తప్పు చేసిన వారికి బాధ్యత అప్పగించి దర్యాప్తు చేయమంటే న్యాయం ఎట్లా జరుగుతుందన్నారు.టీఎస్పీఎస్సీని బలోపేతం చేయాలని పూర్తి ప్రక్షాళన చేయాలన్నారు.టీఎస్పీఎస్సీ పరీక్ష పేపర్లు అంగట్లో బఠానీలను అమ్ముకుంటున్నట్లు అమ్ముకున్నారన్నారు.పరీక్ష రాసిన విద్యార్థులందరికీ రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలన్నారు.ఢిల్లీ లిక్కర్ స్కాంకు తెలంగాణ ప్రభుత్వానికి సంబంధం ఏంటని ప్రశ్నించారు.స్పెషల్ ఫ్లైట్లో ఢిల్లీకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్న నాయకులకు మంత్రులకు, విద్యార్థులకు జరిగిన అన్యాయంపై స్పందించే సమయం లేదంటున్నారన్నారు. ఇప్పటికైనా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతోటి చెలగాడం ఆడకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకొని దోషులను కఠినంగా శిక్షించారన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

లీకేజీ కారణంగా నేడు సరఫరా బంద్

- ఇబ్బందుల్లో కాలనీవాసులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణపరిధిలోని గోవిందపురం కాలనీలో కోటి రూపాయల వ్యయంతో మూడేండ్ల కింద మిషన్ భగీరథ వాటర్‌ట్యాంకును నిర్మించారు.ఈ ట్యాంకు పూర్తిగా నాణ్యతాప్రమాణాలు లోపించడం మూలంగా ట్యాంకులోకి నీరు ఎక్కగానే కారుతోందని వార్డ్ కౌన్సిలర్ బొల్లేద్దు జయమ్మ తెలిపారు ఫలితంగా మూడేండ్లుగా ట్యాంకు లోకి రాకపోవడం మూలంగా కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారన్నారు.ఈ విషయమై ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి తెలియజేయగా ఆయన కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడని, స్థానిక మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నూతనట్యాంకు నిర్మాణం కోసం ఎదురు వెచ్చించి వెంటనే నిర్మాణం చేపట్టి పూర్తి చేసి నీటి సరఫరాకు ఆటంకాలు లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్,కౌన్సిలర్లు కస్తాల శ్రావణ్,తేజావత్ రాజునాయక్, కోతి సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వేముల నాగరాజు,కారింగుల వెంకటేశ్వర్లు, కంకణాల పుల్లయ్య, బెంజిమెన్, పాశం కోటమ్మ, దాసరి రాములు, లక్ష్మమ్మ, పాశం నారాయణ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

సైదులు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలపరిధిలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చిట్యాల సైదులు మరణించగా ఆయన కుటుంబాన్ని మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పి ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, డీసీసీ మహిళా అధ్యక్షురాలు అనురాధ కిషన్‌రావు, మాజీ వైస్‌ఎంపీపీ జ్యోతిపిచ్చయ్య, మండలఅధ్యక్షులు తుముల సురేష్‌రావు, గ్రామశాఖల అధ్యక్షులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి, గజ్జల సైదిరెడ్డి, ఒగ్గు దేవయ్య, నాయకులు ఏపూరి నగేష్, దామోదర్‌రెడ్డి, జగ్గారెడ్డి పాల్గొన్నారు.

పౌర హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

పౌర హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి అన్నారు.సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో జరిగిన పౌర హక్కుల దినోత్సవ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పౌరహక్కులకు భంగం వాటిలినప్పుడు రాజ్యాంగం ద్వారా హక్కులను పరిరక్షించు కోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జీడిభిక్షం, వైస్‌ఎంపీపీ శ్రీనివాస నాయుడు, సర్పంచ్ పద్మానాగేందర్, ఎంపీటీసీ అలివేలు కేశవులు,తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీఓ శ్రీనివాసరావు, వెటర్నరీ డాక్టర్ గోపి, ఏపీఎం వెంకన్న, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవి, సీడీపీఓ కిరణ్మయి,ఇన్‌చార్జి ఏఈ భవ్య, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఉపేందర్, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఏఈ రాంబాబు, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ లైన్‌మెన్ హెచ్‌డబ్ల్యూఓ నాగేందర్, గ్రామ కార్యదర్శి నర్సింహారావు పాల్గొన్నారు.



ప్రజలంతా కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం స్థానిక 22వ వార్డ్‌లోని జీజేఆర్ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.అందత్వ రహిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా సీఎంకేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.పెద్ద ఆస్పత్రులకు వెళ్లి కంటిపరీక్షలు చేయించుకోలేని నిరుపేదలకు ఈ కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. పజలు కంటి పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా సరైన చికిత్సలు చేయించుకుని మందులు, అద్దాలు పొంది కంటి సమస్యలను దూరం చేసుకోవాలన్నారు.ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రతి అర్బన్ సెంటర్‌లో ప్రతి మంగళవారం నిర్వహిస్తా మన్నారు.ఎనిమిది రకాల చికిత్సలు చేయబడునని, ఆరోగ్యమహిళను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం వాడరింగ్‌డే సందర్భంగా ప్రట్టణప్రగతిలో నాటిన మొక్కలకు నీరు పోశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్టకిశోర్, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి,బీఆర్ఎస్ 22వ వార్డు అధ్యక్షులు అశోక్, కంటివెలుగు టీం తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో...

తుంగతుర్తి: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడుపాటి సైదులు కోరారు.మండలపరిధిలోని సంగెం గ్రామంలో గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏశమల్ల సుశీలసామేల్, ఎంపీటీసీ కలకోట్ల ఎలేజర్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య,బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని కవిత రాములుగౌడ్, మాజీ వైస్ఎంపీపీ దొంగరి శ్రీను, పంచాయతీ కార్యదర్శి కాంపాటి శేఖర్,పీఏసీఎస్ డైరెక్టర్ కాకులారపు భిక్షంరెడ్డి , వార్డుసభ్యులు వెంకట్‌రెడ్డి, ఏశమల్ల శోభారాణి, ఇరుగు నగేష్,బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్యాల రాములు, కాంగ్రెస్ నాయకులు కాకులారపు మధుసూదన్‌రెడ్డి, కలకోట్ల మల్లేష్, అంగన్వాడీ టీచర్లు కన్నెకంటిరాజేశ్వరి, ఇరుగు సుభద్ర, ఆశావర్కర్లు మిట్టగడుపుల యాదమ్మ,కాకులారపు లక్ష్మీ మల్యాలసుజాత పాల్గొన్నారు.

సూర్యాపేటరూరల్ : కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి,జెడ్పీటీసీ జీడిభిక్షం అన్నారు.మండలపరిధిలోని టేకుమట్ల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాసనాయుడు, సర్పంచ్ పిండిగా పద్మా నాగేందర్, ఎంపీటీసీ చింత అలివేలు కేశాలు, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ వెంకన్న, డాక్టర్ స్రవంతి, డాక్టర్ విజయ, సూపర్వైజర్లు, సబిత, స్వరూప, గ్రామ కార్యదర్శి నర్సింహారావు, రాజ్‌కుమార్, శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు వసంత, ఆశావర్కర్లు, ప్రమీల,విజయ, పూలమ్మ, నాగలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ మాట్లాడారు.ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఇంటిలోని చెత్తను తడి చెత్తగా, పొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందించాలన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేయెద్దన్నారు.ప్రతిఒక్కరూ పబ్లిక్ టాయిలెట్స్‌ని వినియోగించుకోవాలని కోరారు.వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు పట్టణకేంద్రంలోని ఎక్స్‌రోడ్డులో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీను, మేనేజర్ బుచ్చిబాబు, నాల్గో వార్డు కౌన్సిలర్ బత్తుల శ్రీను, ఎనిమిదో వార్డు కౌన్సిలర్ అనసూయ,13వ వార్డు కౌన్సిలర్ సరిత,15వ వార్డు కౌన్సిలర్ ప్రియలత, మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్, బిల్‌కలెక్టర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వేంద్రియానం నయనం ప్రధానం

నవతెలంగాణ-సూర్యాపేట

సర్వేంద్రియానం నయనం ప్రధానమని స్పందన సేవా సంస్థ కార్యకర్త గుండా శాంత వెంకటప్పయ్య అన్నారు. శుక్రవారం స్థానిక చర్చి కాంపౌండ్ బజారులో గల హెచ్‌పీ గ్యాస్ ఎదురుగా గల కొక్కు సుదర్శన్, విజయలక్ష్మిలు స్వచ్ఛందంగా నేత్రదానం చేయడానికి తమ అంగీకార పత్రాలను వివి రామయ్య అధ్యక్షతనలో తనకు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రస్తుత సమాజంలో ఎన్నో వేలమంది అంధత్వంతో బాధపడుతున్నారన్నారు.అలాంటి వారిలో మన వంతుగా నలుగురు అంధులకైనా తమ మరణానంతరం నేత్రదానంతో చూపును ప్రసాదించాలని కోరారు.చిన్ననాటిమిత్రుడు నాతోటి విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి కొక్కు సుదర్శన్ సతీసమేతముగా స్వచ్ఛందంగా ముందుకురావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కుమారుడు ఫణీంద్ర, కోడలు సాహితి, మనుమలు సాహిత్య, మణికంఠ సహదేవ్, వారి కుటుంబం మిత్రుడు కాకి ప్రభాకర్, స్పందన సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.వివరాలకు 8341388439,9948159108 నెంబర్లను

5న ధర్నాను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధనాలపై ఈనెల 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే కార్మిక, కర్షక ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.2014లో కేంద్రంలో అధికారంలోకొచ్చిన మోడీ ప్రభుత్వం పెద్దనోట్ల రద్దు,జీఎస్టీ వంటి వాటితో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులుపడ్డారన్నారు.పోరాడి సాధించుకున్న 29 కార్మికచట్టాలను కుదించి నాలుగులేబర్ కోడులు తెచ్చి కార్మికుల హక్కులు లేకుండా చేశారన్నారు.పనిగంటలు పెంచి పీఎఫ్‌లో కోత విధించి నిత్యావసర వస్తువుల ధరలు పెంచడం నిరంతరం కొనసాగింపుగా ఉందన్నారు. వ్యవసాయ నల్ల చట్టాలు తేచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేటికరణ చేయాలనే ప్రయత్నాన్ని రైతాంగం 13నెలలు దీర్ఘకాలిక పొరాటం చేసి చట్టాలు వెనుకకు కొట్టారన్నారు.ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, దశరథ, మురళి, ఎల్లమ్మ, మారయ్య కమలమ్మ రేణుక తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ఏపూరుజీపీకి అవార్డు రావడం హర్షణీయం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డి దత్తత గ్రామం ఏపూరు రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక రావడం పట్ల జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఏపూర్ గ్రామాన్ని దత్తత తీసుకున్న మంత్రి జగదీశ్‌రెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన గ్రామపంచాయతీ సర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్‌ను అభినందిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మర్ల స్వర్ణలతచంద్రారెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తూడి నర్సింహారావు, నేరెళ్ల వెంకన్న, బొల్లె జానయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

రాజ్యాంగవిలువలను, మన దేశ సంస్కృతి సంప్రదాయాలను, కాపాడుకునే విధంగా నేటి విద్యార్థి, యువకులు ప్రవర్తిస్తూ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పూర్వ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె.శశిధర్ అన్నారు.ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సంఘమిత్ర చారిటబుల్ సొసైటీ వారు భారత రాజ్యాంగం విశిష్టత అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు.భారత రాజ్యాంగం, ప్రాథమిక హక్కులు, బాధ్యతల గురించి విద్యార్థులకు తెలియజేశారు.బీఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల వారికి ఉపయోగపడే విధంగా ఎంతో శ్రమించి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పీఠికను విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంఘమిత్ర చారిటబుల్ సొసైటీ సభ్యులు పఠించారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర అంశంపై వ్యాసరచన పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను సంఘమిత్ర చారిటబుల్ సొసైటీ వారు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ,సంఘమిత్ర చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు, న్యాయవాది తల్లమల్ల హసేన్, సొసైటీ సభ్యులు జాన్‌పల్లి రత్నాకర్, బొల్లు యాదయ్య, ఏడిండ్ల అశోక్, డిప్యూటీ డిఫెన్స్ కౌన్సిల్ సూర్యాపేట కోర్టు బొలెద్దువెంకటరత్నం,కె.రంజిత్‌కుమార్, బి.అఖిల్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులతోనే సహకార సంఘాల అభివృద్ధి

చిలుకూరు : రైతులతోనే సహకార సంఘాలు అభివృద్ధి చెందుతాయని జిల్లా సహకార సంఘం డైరెక్టర్ కొండా సైదయ్య, చిలుకూరు సంఘం చైర్మెన్ అలసకాని జనార్ధన్ అన్నారు.శుక్రవారం మండలంలోని పాలేఅన్నవరం చిలుకూరు మండలకేంద్రం సహకార సంఘాల సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా వారు మాట్లాడారు.సహకార సంఘాలు దినదినాభివృద్ధి చెందుతున్నాయంటే అది రైతులతోనే సాధ్యమన్నారు.ఏప్రిల్ నెల నుండి స్వల్ప కాలిక, దీర్ఘకాలిక రుణాలందించేందుకు సంఘం సిద్ధంగా ఉందన్నారు. రుణాలు కావాల్సిన రైతులు సంఘంలోని సీఈఓలను సంప్రదించి తీసుకోవాలన్నారు.గతంలో జిల్లా సహకార సంఘాలు 9 ఉండగా ప్రస్తుతం అది 12 నుండి 13 వరకు పెరిగిందన్నారు. అంతకుముందు ఆ సంఘాల సీఈఓలు సాకి వెంకటేశ్వర్లు, చిలువేరు లక్ష్మీనారాయణ సంఘంలోని లావాదేవులను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్యసమరయోధులు దొడ్డ నారాయణరావు, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కస్తూరి నర్సయ్య, సంఘం డైరెక్టర్లు దేశబోయిన మట్టయ్య, కొండ సోమయ్య, గంద్ర ముత్తయ్య, బెల్లంకొండ సైదులు,దేశబోయిననాగరాజు,కోడారు రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షాసామగ్రి పంపిణీ

కోదాడరూరల్ :మండలపరిధిలోని కాపుగల్లు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామగ్రిని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ ముత్తవరపు వీరయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కాసాని రామారావు, ప్రధానోపాధ్యులు ఉపేందర్,విద్యా కమిటీ చైర్మెన్ చెరుకుపల్లి మమత,ఎజెండ్ల లక్ష్మీనారాయణ, గుడిసె నరేష్, కర్లపూడి ఉదయ్ భార్గవ్, కర్లపూడివీరబాబు, కందులశ్రీను, ఐలయ్య పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి

- ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

సీఎం కేసీఆర్ రైతుపక్షపాతి అని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే శానంపైడి సైదిరెడ్డి అన్నారు.నేరేడుచర్ల మండలకేంద్రంలో ర్యాలీతో వెళ్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా నాగేండ్ల శ్రీధర్‌బాబు ప్రమాణస్వీకారమహోత్సవానికి వారు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయలేదన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక కేంద్రంలోని బీజేపీ కేసీఆర్‌పై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు.ఎమ్మెల్సీ కవితపై బురదచల్లే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.దేశాన్ని బీజేపీ, కాంగ్రెస్ వెనక్కు నెట్టేస్తున్నాయన్నారు.దేశంలో బీఆర్ఎస్ ఎక్కడ ప్రభంజనం సృష్టించినా బీజేపీ భయపడుతుందన్నారు.బీజేపీ హయాంలోగ్యాస్ సిలిండర్ ధర, నిత్యావసరాల ధరలు ఆకాశన్నంటుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, ఎంపీపీ లకుమల్లజ్యోతి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, మున్సిపల్ వైస్‌చైర్మెన్ చల్లా శ్రీలతరెడ్డి, వైస్ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, మాజీ మార్కెట్ చైర్మెన్ యశోధ రాములు, కొణతం సత్యనారాయణరెడ్డి, అరిబండి సురేష్‌బాబు, కిష్టపాటి అంజిరెడ్డి, అన్నపురెడ్డి నారాయణరెడ్డి, చింతకుంట్లసోమిరెడ్డి,అనంతశ్రీనివాస్‌గౌడ్, శాఖమూరి శ్రీకాంత్, చిత్తలూరిసైదులు, గంటా సైదులు పాల్గొన్నారు.



లోకాయుక్త తీర్పు పట్ల అన్ని పక్షాల వారు స్పందించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని పెద్ద మసీదు షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాల సముదాయానికి లోకాయుక్త కోర్టు బహిరంగ వేలం నిర్వహణకు ఇచ్చిన తీర్పు పట్ల ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాలలోని రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు,ముస్లింపెద్దలు స్పందించాలని సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.కోదాడలోని మున్సిపల్ పరిధిలోని పేద,మధ్యతరగతి నిరుద్యోగ యువతకై వివిధ రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన దుకాణాలున్న అన్యమతస్తుల దుకాణాల్ని ఎక్కువ మొత్తంలో కిరాయిలకు తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.25 ఏండ్ల తరబడిగా ఉన్న సమస్యల్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లి 8 ఏండ్ల సుదీర్ఘ పోరాటంతో తాను చేసిన కృషి ఫలించిందని పేర్కొన్నారు. కానీ కొందరి స్వార్థంకోసం పేదల హక్కును నిర్లక్ష్యం చేస్తున్న వారిపట్ల ఇప్పటికైనా కోదాడలోని వివిధ పక్షాలకు చెందినవారు ముస్లిం పెద్దలు నాయకులు స్పందించాలన్నారు.లోకాయుక్త కోర్టు హైదరాబాద్ తీర్పు అమలుకు,వక్ఫ్‌బోర్డ్, అధికారులపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చే విధంగా కార్యాచరణతో స్పందించాలన్నారు.పవిత్ర రంజాన్ మాసంలోనైనా పేదలకు లభించిన హక్కును అమలుకు అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

దేశాన్ని కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న బీజేపీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బీజేపీ ప్రభుత్వం దేశాన్ని దోచి కార్పొరేట్ శక్తులకు పెడుతుందని టీపీసీసీ కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఆరోపించారు.మండలంలో కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర పొట్లపహాడ్, నాగులపాటి అన్నారం గ్రామాల్లో శుక్రవారం కొనసాగగా గ్రామాల్లో ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రభుత్వ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టపెడుతున్నాయన్నారు.బీజేపీ పెద్దపెద్ద సంస్థలను అమ్ముతుంటే బీఆర్ఎస్ ప్రభుత్వభూములను అమ్ముతుందని ఆరోపించారు.ఈ ప్రభుత్వాల హయాంలో అభివృద్ధి జరగకపోగా నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణ మాఫీ చేసి, రూ.500లకే గ్యాస్ అందజేస్తామన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గద్దలపవన్, నాయకులు యాట ఉపేందర్, బచ్చుపల్లి నాగేశ్వర రావు, బెల్లంకొండ శ్రీరాములు, కుందూరు వెంకటరెడ్డి, సామ సురేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్, మట్టయ్య, బంటు చొక్కయ్య పాలవరపు వేణుస్వామి నాయుడు, గోపాల్‌రెడ్డి, నామా ప్రవీణ్, దేవేందర్, ఫరూక్, సంజయ్, నారాయణ,శ్రీధర్‌రెడ్డి, సైదులు, నాగార్జున, సురేష్, నర్సయ్య ఆనంద్, శ్రీను, కృష్ణయ్య, ఉపేందర్, చంద్రు, వెంకన్న, క్రాంతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



పది పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

- మండలంలో నాలుగు సెంటర్లు ఏర్పాటు
- పరీక్షలు రాయనున్న 750 మంది విద్యార్థులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఎంఈఓ బాలునాయక్

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో ఏప్రిల్ 03 వ తేదీ నుంచి జరుగునున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాధికారి లావూరి బాలునాయక్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో నవ తెలంగాణతో ఆయన మాట్లాడారు. మండలంలో మొత్తం 750 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుతున్నారని తెలిపారు. అన్నిరకాల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ ఏడాది 04 కేంద్రాల్లో 750 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని తెలిపారు. పెద్దవూర మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నాత పాఠశాలలో 240 మంది, ఆశ్రమ పాఠశాలలో 160 మంది, నాగార్జున సాగర్‌లో జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 160, మంది,సెయింట్ జోషఫ్ ఉన్నత పాఠశాలలో 190 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. దీనికి గాను 04 చీఫ్ కస్టోడీస్‌లను 40 మంది ఇన్విజిలేటర్‌లు, పూర్తి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో పరీక్షల సమయంలో ఉదయం 9 గంటలనుంచి 12.30 వరకు జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని తెలియజేశామన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల కేంద్రానికి చెందిన గండమళ్ళ నాగయ్య అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం విషయం తెలుసుకున్న నల్లగొండ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబానికి పది వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రంజిత్, శ్రవణ్, అనిల్, మద్దెల వెంకన్న, తగుల్ల వెంకన్న, రవి, రాము, వేణు, రమేష్, వీరన్న, సతీష్, సందీప్, చంటి, మిన్నయ్య, నాగయ్య, అంజయ్య, వెంకన్న, రవి, ఏడుకొండలు వెంకటయ్య, సతీష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి దెబ్బతిన్న పంటల పరిశీలన

నవతెలంగాణ-నాంపల్లి

ఇటీవల నాంపల్లి మండలంలో కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను శుక్రవారం గట్లమల్లేపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్ క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.నరసింహ, కవిత, నిఖిల్, గట్లమల్లేపల్లి సర్పంచ్ శ్రీలత, రైతులు కొండల్, యాదగిరి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్‌గా కే.బ్రహ్మచారి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ డ్యాం ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్‌గా కే.బ్రహ్మచారి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. వీరు నాగార్జునసాగర్ హెడ్ క్వాటర్స్‌లో ఉంటు శ్రీశైలం, నాగార్జునసాగర్, మిర్యాలగూడలో ఉన్న ఎస్పీఎఫ్ యూనిట్స్‌ని పర్యవేక్షించనున్నారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న అడిషనల్ కమాండెంట్‌కు ఎస్పీఎఫ్ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

పైలాన్ బస్టాండ్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీ బస్టాండ్‌లో ఎండ్ల తరబడి పెండింగులో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే భగత్ చొరవతో పరిష్కారం దొరికింది. దాదాపు రూ.కోటి వ్యయంతో బస్టాండ్ ఆధునీకరణ పనులకు బీఆరెస్ రాష్ట్ర నాయకులు సంపత్ కుమార్ ముఖ్యాతిథిగా పాల్గొని, కాంట్రాక్టర్ ఆవులదొడ్డి రాహుల్ యాదవ్‌తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఆధునీకరణలో భాగంగా బస్టాండ్‌లో సీసీ రోడ్లు, ఫ్లోరింగ్, వాటర్ సౌకర్యం, రూఫింగ్ తదితర వాటిని ఆధునీకరణ పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, నందికొండ వైస్ చైర్మెన్ మంద రఘువీర్, నందికొండ టౌన్ అధ్యక్షులు బత్తుల సత్యనారాయణ, నాయకులు సురేష్, చంద్రమౌళి, నాగేశ్వరరావు, కోట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-దామరచర్ల

ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని జడ్పీటీసీ అంగోత్ లలిత హాతీరామ్‌నాయక్, ఎంపీపీ ధీరావత్ నందిని రవితేజ, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డిలు కోరారు. మండలం లోని తాళ్ల వీరప్పగూడెం గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాయికింది సైదులుగౌడ్, నాయకులు బాల సత్యనారాయణ, కే.సత్యనారాయణ, బారెడ్డి వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, గోవింద్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ గుడికి భూమి పూజ

నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల మండల కేంద్రంలో గంగమ్మ గుడికి భూమి పూజ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు విరకోటిరెడ్డి, పడిగేపాటి కోటిరెడ్డి, ఎంపీటీసీలు బాలలక్ష్మి సత్యనారాయణ, జేడియ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

లయన్స్ క్లబ్ ఆఫ్ శాలిగౌరారం ఆధ్వర్యంలో శాలిగౌరారం మండలంలోని చిత్తలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. గురజాల మాజీ సర్పంచ్ మారం వేణుగోపాల్‌రెడ్డి కుమారి జ్ఞాపకార్థంగా పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ మామిడి తేజస్విని, స్థానిక సర్పంచ్ మామిడికాయల జయమ్మ పాపయ్య ఎంపీటీసీ దాసరి ప్రమీల అబ్రహం, నాయకులు మామిడి సర్వయ్య, సోమ రమేష్, వంగూరి మల్లేష్, అంబటి యాకయ్య పాల్గొన్నారు.

రాములమ్మ చిత్రపటానికి నివాళ్లు

నవతెలంగాణ-నల్లగొండరూరల్

కనగల్లు మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన చనగోని రాములమ్మ ఇటీవల మరణించారు. శుక్రవారం ఆమె చిత్రపటానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ నివాళులర్పించి కుటుంబ సభ్యులకు రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి ఎంపీటీసీ యెరెడ్ల సరస్వతి సుధాకర్ రెడ్డి, మునుగోడు ఎంపీటీసీ బొడ్డు శ్రావణి, నాగరాజు గౌడ్, బీఆర్ఎస్ పార్టీ కనగల్ మండల ప్రచార కార్యదర్శి మండలి పరమేష్, వార్డ్ సభ్యులు కదిర సైదులు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం

నల్లగొండ మండలంలోని పానగల్ ఒకటవ వార్డ్‌కి చెందిన ఆలకుంట్ల సుధాకర్ అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. ఆయన మృతదేహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజుయాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలకుంట్ల నాగరాజు, భూపాల్, ఆదినారాయణ, చంద్రశేఖర్, వెంకన్న, అశోక్, కొండల్, శ్రీరాజు, నాగయ్య, బుచ్చయ్య ,సత్తయ్య, గౌతమ్, వెంకన్న, చరణ్ , లింగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ



పోషణ పక్వాడాలో భాగంగా సీడీపీఓ ఆర్.మమత ఆదేశానుసారం శుక్రవారం పట్టణంలోని 45వ వార్డు, 14వ వార్డులలో పోషన్ పక్వాడ నిర్వహించారు. చిరుధాన్యాలతో రకరకాలు వంటకాలు తయారుచేసి లబ్దిదారులకు తినిపించారు. అదేవిధంగా చిరుధాన్యాలు రకాలు ఊదలు సామలు అరికెలు కొర్రలు అడ్డుకలు సజ్జలు రాగులు జొన్నలు మొక్కజొన్నలు అన్ని రకాలు చిరుధాన్యాలు చూపించి వాటి వలన కలిగే ఉపయోగాలను సూపర్వైజర్ పీ.రేవతి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సహిదా, శివలీల, మాధవి లత, రజిని, రాణి అరుణ, ఆయాలు పాల్గొన్నారు.

పెద్దవూర : పండ్లు, కూరగాయలను ఎక్కువ మోతాదులో తినడం వలన ఆరోగ్యమైన పెరుగుదలతో పాటు రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుందని అనుముల ప్రాజెక్టు సూపర్వైజర్ గౌసియాబేగం అన్నారు. శుక్రవారం చలకుర్తి సెక్టారు పరిధిలోని హిల్ కాలనిలో అంగన్‌వాడీ ఐదవ సెంటర్‌లో పోషణ అభియాన్ కార్యక్రమంలో లబ్దిదారులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కందెల వెంకటేశ్వర్లు, వెంకన్న, నాగమ్మ, అలివేలు, అంగన్‌వాడీ టీచర్లు సుధ, శారద, రాజేశ్వరి, ఉమ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని ప్రతిరోజు తీసుకోవడం వలన ప్రజల ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ అన్నారు.శుక్రవారం మర్రిగూడ మండలం సరంపేట గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలు, హెల్త్ బేబీ షోపై ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెనుమల్ల వెంకటమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడి టీచర్ కళమ్మ, ఆశ వర్కర్లు, చిన్నపిల్లల తల్లులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

చండూరు :చిరు ధాన్యాలతో చిన్నారులకు పోషక విలువలు లభ్యమవుతాయని ఐసీడీఎస్ సూపర్వైజర్ శివేశ అన్నారు. పోషణ పక్షంలో భాగంగా శుక్రవారం చండూరు మండలంలోని బంగారిగడ్డ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిరుధాన్యాలు, రక్త హీనతపై బాలింతలకు, చిన్నారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, బాలింతలు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో సినీ హీరో ఇంద్రసేన సందడి

నవతెలంగాణ-నకిరేకల్



శాసనసభ చిత్ర హీరో ఇంద్రసేన నకిరేకల్ పట్టణంలో శుక్రవారం సందడి చేశారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెలబ్రిటీ జిమ్ సెంటర్ ప్రారంభోత్సవాన్ని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి జిమ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ శాలిగౌరారం మర్రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జిమ్ సెంటర్ నిర్వాహకులు మర్రెడ్డి ఉపేందర్‌రెడ్డి, ఊట్కూరు యోగేందర్‌రెడ్డి, నూక కిషోర్‌యాదవ్, చర్లపల్లి వెంకన్న, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

హాత్ సే హాత్ జోడో యాత్ర

నవతెలంగాణ-మాడుగులపల్లి

ఐదవ రోజు సాగుతున్న హాత్ సే హాత్ జోడోయాత్ర శుక్రవారం మండలంలోని బొమ్మకల్ గ్రామం నుంచి మొదలై దేవతలభావిగూడెం, గణపతివారిగూడెం, సీత్య తండా మీదుగా యాత్ర విజయవంతంగా తోపుచర్లకు చేరుకుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ ఎనిమిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కానీ బాగుచేసింది ఏమి లేదన్నారు. ప్రజలు మేలుకొని అవినీతిని అంతమొందించే దిశగా పయనించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, మీనారెడ్డి, సైదానాయక్, మండల కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల వెంకట్‌రెడ్డి, తోపుచర్ల సర్పంచ్ మంగ యాదయ్య, నిరంజన్, కార్యకర్తలు, బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

చదువుతో పాటు సమాజ సేవ

నవతెలంగాణ-దేవరకొండ

చదువుతోపాటు బాలికలు సమాజ సేవ చేయడం అభినందనీయమని మైనంపల్లి సర్పంచ్ దీప్తా నాయక్, ఎంపీటీసీ కొర్ర గౌతమి రామ్ సింగ్‌నాయక్, అన్నారు. శుక్రవారం మండలంలోని మైనంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కొర్ర తండా, బ్రిడ్జి తండా, మైనంపల్లి, బిచ్చ తండాలలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంపు ప్రారంభోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థినీలు గ్రామంలో ఉన్న చెత్త శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామల, ప్రోగ్రాం అధికారి భావన లక్ష్మి, కళాశాల ఉపాధ్యాయులు సునీత రాణి, విజయలక్ష్మి, జ్ఞానేశ్వరి, వార్డు సభ్యులు లచ్చిరాంనాయక్, బాలాజీనాయక్, తదితరులు పాల్గొన్నారు.



కోమటిరెడ్డి నరసింహారెడ్డి సేవాభావం ఆదర్శనీయం

- హాలియా ఎస్ఐ క్రాంతికుమార్

నవతెలంగాణ-హాలియా

కోమటిరెడ్డి నరసింహారెడ్డి సేవాభావం ఆదర్శనీయం, అభినందనీయమని హాలియా ఎస్ఐ క్రాంతికుమార్ అన్నారు. శుక్రవారం అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పీఆర్‌టీయూ మాజీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా పదవతరగతి విద్యార్థులకు ఆయన సహకారంతో పరీక్ష ప్యాడ్లు, పరీక్షా సామాగ్రిని సబ్ ఇన్స్‌పెక్టర్ డీ.క్రాంతికుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న, ఉపాధ్యాయులు ఆకురాతి అమృతయ్య, పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులు, రావు గౌతమ్, వడ్డ్యా సునీత, గారపాటి శ్యామలాదేవి, తీగల మల్లికార్జున్, కోరెపాక చంద్రకళ, పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ కోరెపాక చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 9,10 తేదీల్లో తిరుపతిలో మహతి ఆడిటోరియంలో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జి ఆర్డీఓ ఎం.జయచంద్రారెడ్డి కోరారు. శుక్రవారం తన కార్యాలయంలో బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తిరుపతిలో 48గంటల పాటు నిరంతరాయంగా జరిగే సాహితీ వేడుకలకు జిల్లా నుంచి కవులు రచయితలు తరలివెళ్లడం సంతోషదాయకం అన్నారు. డీఓ రాధ మాట్లాడుతూ శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో జిల్లాలో మరిన్ని సాహితీ కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు దాసరోజు రమణ, జిల్లా ఉపాధ్యక్షులు వంగాల సైదాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలోజు కోటాచారి, జిల్లా కార్యదర్శి కొల్లోజు బ్రహ్మచారి, కళా వేదిక సభ్యురాలు గాయని, రంగం కళాకారిణి కే.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీలకు అవార్డు ప్రధానం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీలకు అందించే పురస్కారాలకు సంబంధించి గ్రామపంచాయతీల స్వయం సమృద్ధి విభాగంలో రామన్నపేట మండలం ఎల్లంకి, పర్యావరణ సమతుల్య విభాగంలో చౌటుప్పల్ మండలం పంతంగి ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎన్నికయ్యాయి. శుక్రవారం రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని ఆచార్య జయశంకర్ సార్ ఆడిటోరియంలో జరిగిన ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి కే.తారక రామారావు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు చేతుల మీదుగా ఎల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, పంతంగి గ్రామ సర్పంచ్ సత్యం అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సిహెచ్ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద,



ఎల్లంకి గ్రామ పంచాయతీ సెక్రటరీ యాదయ్య, పంతంగి గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్ పాల్గొన్నారు.



అనితకు పరామర్శ

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు అనారోగ్యంతో బాధపడుతుండగా శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీమండల అధ్యక్షుడు వెంకటేశ్వర్ల రాజు, ప్రధాన కార్యదర్శి దూసరి మురళి ,ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలుకు కిష్టయ్య నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా రాములోరి కల్యాణం

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వడపర్తి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో గ్రామ పెద్దలు , పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం శ్రీ సీతా రామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి సతీమణి శిల్ప దంపతులు ఆంజనేయ స్వామికి అభిషేకాలు నిర్వహించి, సీతారాముల కల్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , వార్డు సభ్యులు , మహిళా భక్తులు పాల్గొన్నారు.



బియ్యం పంపిణీ

ఆలేరురూరల్ :మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశానుసారం ఇటీవల చనిపోయిన నిడిగొండ గణేష్ కుటుంబ సభ్యులను శుక్రవారం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోడ మహేష్ పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొగులయ్య ,గ్రామ శాఖ అధ్యక్షులు ఉమాశంకర్, బీర బోయిన మల్లేశం ,చామకూర వెంకటరెడ్డి, గవ్వల కిషోర్ ,మహేందర్ ,నర్సింగరావు, భాస్కర్, ఉపేందర్ ,వెంకటేష్ ,అనిల్ ,ఆనందం ,గణేష్, దేవేందర్ ,దశరథ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో శుక్రవారం భువనగిరి గెస్ట్ హౌస్ వద్ద గ్రామ సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, ఎంపీటీసీ మట్ట పారిజాత శంకర్ బాబు గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్పంగ నరసింహల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు పబ్బతి వెంకటేశం, కంబాలపల్లి చిన్న జంగయ్య, అతికం శ్రీనివాస్ గౌడ్, సుర్పంగ పెద్ద జంగయ్య, కొండాపురం పెద్ద పుల్లయ్య, కొండాపురం సాయిలు, , పబ్బతి బాలరాజు, పబ్బతి బాలకృష్ణ, బండారి మల్లేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బబ్బురి నరసింహ గౌడ్,ఎల్లముల నరసింహ, కంబాలపల్లి భిక్షపతి, ఎస్.కె ఇబ్రహీం,కంబాలపల్లి పెద్దజంగయ్య, బబ్బురి వెంకటేశం,మట్ట బాలకిషన్ గౌడ్, కంబాలపల్లి వెంకటేశం పాల్గొన్నారు.



పగుళ్లు వచ్చిన ఇండ్లు పరిశీలన

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని యావాపురం గ్రామంలో స్టోన్ క్రషర్ల భారీ బ్లాస్టింగ్ కు పగుళ్లు వచ్చిన ఇండ్లను ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు.అనంతరం ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య మాట్లాడుతూ..రామలింగంపల్లి, బొమ్మల రామారం,గ్రామాల దగ్గర ఉన్న యావాపురం తండాలో స్టోన్ క్రషర్ల భారీ బ్లాస్టింగ్ దాటికి ఇండ్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు పట్టిపల్లి సుదర్శన్, ధీరావత్ రమేష్ మైలారం నర్సింహ్మ,ఊట్ల రాంబాబు,మైలారం సుదర్శన్, రాజు, ఆశయ్య, పాల్గొన్నారు.

విజయభాను కళా సమితి స్వర్ణ ఉత్సవాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ఏప్రిల్ 1,2 తేదీలలో విజయభాను కళ సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడు 50వ స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలనీ విజయభాను కళాసమితి అధ్యక్షులు గిలకత్తుల పుల్లయ్య శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి సహకారంతో ఈ రెండు రోజుల కార్యక్రమం లో భాగం గా స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఉచితంగా రావణ, దమయంతి స్వయమవరం పద్యానాటకాలు ప్రదర్శించనున్నామని పేర్కొన్నారు.

ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

నవతెలంగాణ-సూర్యాపేట

మోదీ ప్రభుత్వ కార్మిక, కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలూ వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5న చేపట్టే చలో ఢిల్లీ కార్యక్రమాన్నీ జయప్రదం చేయాలనీ సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్ నుండి సీఐటీయూ,వ్యవసాయ కార్మిక సంఘం, రైతూ సంఘం సంయుక్తంగా నిర్వహించిన ప్రచార యాత్రను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్రము లోని బీజేపి ప్రభుత్వం గత ఎనిమదేళ్లుగా దేశం లో అమలు చేస్తున్నా కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలూ, రైతూ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5 చలో ఢిల్లీ కార్యక్రమాన్ని లక్షలాది మందితో జంతర్ మంతర్ వద్ద మహ ధర్నా చేస్తున్నామని తెలిపారు.కార్మిక హక్కులు, కార్మిక చట్టాల రక్షణ,4 లేబర్ కోడుల రద్దు, విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసంహరణ, ఉపాధి హామీ పనికి నిధులు కేటాయింపు, ధరలూ పెరుగుదల నియంత్రణ, రైతు పండించే అన్నీ పంటలకు కనీస మద్దతు ధర, పెన్షన్ లు ప్రభుత్వా రంగా సంస్థల కాపడుకోవడం, ప్రజా పంపిణీ వ్యవస్థ విస్తరణ తదితర ప్రజా డిమాండ్ల సాధన కోసం ఇప్పటికే పోరాడినామని అయినా మోదీ మారటం లేదని విమర్శించారు. అయన అదానీ, అంబానీ కోసం దేశ ప్రజల భవిష్యత్ ను తాకట్టు పెట్టి ప్రజా సొమ్మును లూటీ చేస్తున్నరన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ముల్కలపల్లిరాములు, మట్టపల్లి సైదులు, రైతూ సంఘం నాయకురాలు కొప్పుల రజిత, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు , ప్రజా సంఘాల నాయకులు కోట గోపీ, చెరుకు యాకలక్ష్మీ, వేలుపల జెంకన్నా ,వీరబాయిన రవి, జె నర్సింహారావు, పుల్సు సత్యం, చినపంగి నర్సయ్య ,షేక్ జహంగీర్, సాయికుమార్ పాల్గొన్నారు.

పరీక్షా సామగ్రి అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామ జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ శుక్రవారం పరీక్ష ప్యాడ్‌లు, సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసా చారి, బండ శ్రీశైలం,నంద గళ్ల పెద్దులు, ఎస్ఎంసీ చైర్మెన్ జాగిర్లపురం మల్లేష్, గువ్వ సత్యనారాయణ, ఎర్రోళ్ల హరిబాబు, వడ్లకొండ ఆంజనేయులు, పారారం అనిల్, కొండ్ర సాయికుమార్, ఎర్రోళ్ల రాజు, ఎర్రోళ్ల సురేష్, ప్యారారం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మూర్తిగారి జనార్దన్ ఆశయ సాధనకు పునరంకితం అవుదాం

నవతెలంగాణ-భువనగిరి


హేతువాది, సామాజిక ఉద్యమ నాయకులు, మానవతావాది, మూర్తిగారి జనార్దన్ ఆశించిన సమాజం కోసం మనమంతా కృషి చేయాలని సీనియర్ జర్నలిస్ట్ సామ మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి కేంద్రం లోని రెడ్డివాడలో జరిగిన మూర్తిగారి జనార్దన్ సంతాపసభ లో ఆయన మాట్లాడారు. దేశం లో, రాష్ట్రంలో అమాయక ప్రజలు నమ్ముతున్న మూఢనమ్మకాల,మూడ విశ్వాసాల నిర్మూలనకు మూర్తిగారి జనార్దన్ ఎంతో కృషి చేశారని తెలిపారు. జనార్దన్ హేతువాద సాహిత్యాన్ని తాను చదువుతూ ఆచరిస్తూ సాహిత్యాన్ని చదువాలని ఇతరులను ప్రోత్సహించేవారని తెలిపారు. ఆయన వారసులుగా ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం మనమంతా కలిసికట్టుగా కృషి చేయాలని మల్లారెడ్డి కోరారు. ఈ సంతాపసభ లో రిటైర్డ్ టీచర్ జి.శ్రీనివాసాచార్యులు అధ్యక్షత వహించగా, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చయ్య, డీ టి ఎఫ్ రాష్ట్ర నాయకులు పొన్నాల సత్తయ్య, జిల్లా అధ్యక్షులు ఎం సత్తయ్య, కార్యదర్శి లక్ష్మీనరసింహ రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, కొడారి వెంకటేష్, , బండారు రవివర్ధన్, కాచరాజు జయప్రకాష్, జిట్టా భాస్కర్ రెడ్డి, సిహెచ్. చిన్నయ్య, గద్దె నర్సింహ, సంగు నరేందర్, మాటూరి బాలేశ్వర్, మెరుగు చెన్నయ్య, డి.బాలనర్సయ్య, పుల్లయ్య, బోగ మల్లేష్, సామ శోభ, మూర్తిగారి జనార్దన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో నిరుపేదలకు ఇండ్లు కేటాయించే వరకు పోరాటం చేస్తూనే ఉంటాం

- తెలంగాణ జన సమితి నేత ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 243, 244,250,258,358 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూమిని అర్హులైన నిరుపేదలకు కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇచ్చేవరకు తెలంగాణ జన సమితి తరుపున ఉద్యమం చేస్తూనే ఉంటామని తెలంగాణ జన సమితి నేత ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో నిరుపేదలకు ఇండ్ల స్థలం కేటాయించాలని గత కొన్ని రోజులుగా నిరసన చేస్తున్న పేదల సంఘం ధర్నా కార్యక్రమానికి ఆయన సంఘీభావం తెలిపిన సందర్భంగా మాట్లాడుతూ,గత ఎనిమిదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సందర్భాల్లో అసెంబ్లీ సాక్షిగా ఇండ్ల స్థలం లేని పేదలకు ఇండ్ల స్థలం కేటాయించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పినా నేటికి కార్యరూపం దాల్చలేదని, అధికార పార్టీకి చెందిన నాయకులే భూకబ్జాలకు పాల్పడుతూ ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తున్న చర్యలు తీసుకోవడం లేదన్నారు. అర్హులైన నిరుపేదలతో పాటు,జర్నలిస్టులకు, అడ్వకేట్ లకు కూడా ప్రభుత్వ స్థలాలు ఇస్తామని చెప్పిన,మాట తెలంగాణ ప్రభుత్వం మరిచిందని, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన నిరుపేదలతో పాటు వివిధ వర్గాలకు చెందిన వారికి కూడా ఇండ్ల స్థలాలు ఇప్పించేంతవరకు తెలంగాణ జన సమితి ప్రభుత్వంపై న్యాయ పోరాట చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాంతో పాటు, రాష్ట్ర విద్యావంతుల వేదిక అధ్యక్షులు అంబటి నాగయ్య, తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి ఆశప్ప,జిల్లా నాయకులు మాంద్ర మల్లయ్య యాదవ్,జిల్లా నాయకులు బొమ్మగాని విజయ్ గౌడ్,యాకూబ్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, టిజేఎస్ నాయకులు కిరణ్, చవ్వ శ్రీను, భూ పోరాట సమితి నాయకులు వాస,పల్లయ్య, కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందంపల్లి గ్రామానికి చెందిన మాదా లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారం నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో 12 మందికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండలోని నార్కట్‌పల్లి-అద్దంకి బైపాస్ రోడ్డులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 12 మందికి గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. రూరల్ ఎస్ఐ కంచర్ల భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా రెంటచింతలకు చెందిన అమరారెడ్డి, స్వాతివర్ధిని దంపతులు తన కుమారుడు మోక్షితో కలిసి హైదరాబాద్‌కు ఎర్టీగా కారులో బయల్దేరారు. మార్గమధ్యలో మర్రిగూడ సమీపంలో కారు అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టి ఎదురుగా ప్రయాణికులతో వస్తున్న మరో జైలో కారుపై పడింది. ఈ ప్రమాదంలో గుంటూరుకు చెందిన దంపతులు వారి కుమారుడితో పాటు జైలో కారులో ప్రయాణిస్తున్న డ్రైవర్ కమ్ ఓనర్ సింగం కృష్ణ (త్రిపురారం), ప్రయాణికులైన గోపీ (మిర్యాలగూడ), పూసపాటి పరబ్రహ్మం, (ఆళ్లగడప), ముఖేష్ (తడకమల్ల), శివాణి (తడకమల్ల), లక్ష్మమ్మ (మిర్యాలగూడ), మంజూల (మిర్యాలగూడ), శ్రావణి, (మిర్యాలగూడ), సత్యవాణి (తడకమల్ల) తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108కు సమాచారం అందించడంతో హుటాహుటిన అంబులెన్సులో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి క్షతగాత్రులను తరలించారు. కాగా గాయాలైన వారిలో ఆళ్లగడపకు చెందిన పూసపాటి పరబ్రహ్మం పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు. ఎనిమిది మంది ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మరో ముగ్గురు ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శ్రీనివాస్ నగర్ పంచాయతీకి రాష్ట్రస్థాయి అవార్డు

నవతెలంగాణ-మిర్యాలగూడ



బాలల స్నేహపూర్వక విభాగంలో (చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్) మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీ ఉత్తమ అవార్డు అందుకుంది. శుక్రవారం హైదరాబాదులోని జయశంకర్ అగ్రికల్చర్ అండ్ వెటర్నరీ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ చేతుల మీదుగా శ్రీనివాస్ నగర్ సర్పంచ్ బాలినేని వెంకటరమణచౌదరి (బాబీ) అవార్డు అందుకున్నారు. ఇప్పటికే మండల స్థాయిలో 9 అంశాలలో జిల్లా స్థాయిలో ఆరు అంశాలలో ఉత్తమ అవార్డు అందుకున్నారు. తాజాగా రాష్ట్రస్థాయిలో చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ కింద నాలుగు అంశాల్లో ఉత్తమ అవార్డు అందుకున్నారు. గ్రామ సర్పంచ్ వెంకటరమణ చేసిన కృషి ఫలితంగానే అవార్డు వచ్చిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అవార్డు లభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

రోడ్డు పనులను పూర్తి చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

భీమవరం సూర్యాపేట రోడ్డు పనులను వెంటనే పూర్తిచేయాలని కాంగ్రెస్ మున్సిపల్ లీడర్ భక్తుల లక్ష్మారెడ్డి కోరారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేములపల్లి మండలంలోని సల్కునూరు అడ్డ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్ఆర్ మాట్లాడుతూ సూర్యాపేట భీమవరం రోడ్డు ప్రారంభించి 9 సంవత్సరాలు అవుతున్న కానీ ఇంకా పూర్తిస్థాయిలో రోడ్డు పనులు చేయకపోవడం బీఆర్ఎస్ ప్రభుత్వం పనితీరు ఎలా ఉందో ప్రజలకు అర్థమవుతుందన్నారు. తక్షణమే సూర్యాపేట-భీమవరం రోడ్డును పూర్తిస్థాయిలో పూర్తిచేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. బొమ్మకల్లు, దేవతల బాయిగూడెం బోటిమేదిగూడెం, గణపతివారిగూడెం, సిత్య తండ, తోపుచర్ల గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో సైదులు డీసీసీ ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్, గ్రామశాఖ అధ్యక్షులు మిన్నారెడ్డి బొమ్మకంటి కిరణ్, మోహన్, సైదులు, సాగర్, వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని కొండమల్లేపల్లి వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సీడీపీఓ సరళ, డాక్టర్ ఉషారాణి, ఎంపీడీవో బాలరాజురెడ్డిలు అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని క్రాంతి జూనియర్ కళాశాలలో మండల ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు తిప్పర్తి రాధా, వరలక్ష్మి, ఉపసర్పంచ్ గంధం సురేషు, మండల పరిధిలోని ఆయా గ్రామాల అంగన్వాడిని టీచర్స్, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

'వెంకన్న కుటుంబాన్ని ఆదుకుంటా'

నల్లగొండ రూరల్ :కనగల్ మండలం బోయినపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పర్సనబోయిన వెంకన్న సతీమణి పర్సనబోయిన పద్మ శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం విషయం తెసుకున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని భరోసానిచ్చి తక్షణ ఖర్చుల నిమిత్తం రూ. 20,000 ఆర్థిక సాయం అందజేశారు.

సంక్షేమ పథకాలలో దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-కట్టంగూర్



సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ 11 గ్రామాల మండల ఆత్మీయ సమ్మేళనం సుమారు రెండువేల మందితో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, గ్రామాలలో జరిగిన మౌళిక సదుపాయాల గురించి కార్యకర్తలు ప్రజలకు వివరించాలని, తెలంగాణ రాకముందు తెలంగాణ వచ్చాక జరిగిన అభివృద్ధిపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మోడీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పని చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ తరాల బలరాములు, పిఎసిఎస్ చైర్మెన్ నూక సైదులు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పోగుల నరసింహ, పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, సర్పంచులు వడ్డే సైదిరెడ్డి, పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, ఎంపీటీసీలు పాలడుగు హరికృష్ణ, పురుషోత్తంరెడ్డి, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-కేతపల్లి

ఈనెల మూడవ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు కేతపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెరుకుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రాలలో ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని కేతపల్లి తహసీల్దార్ ఎం. మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ తెలిపారు. శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల కేతపల్లి నందు పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. స్థానిక పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై ఆత్మస్థైర్యంతో ఏ విధమైన భయం లేకుండా పరీక్షలు రాయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష హాల్టికెట్లను పంపిణీ చేశారు.

చిట్యాలటౌన్ : చిట్యాల మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు సుజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చిట్యాల ఎంఈఓ కుకుట్ల నరసింహ శుక్రవారం తెలిపారు. పట్టణంలోని మూడు సెంటర్లలో 540 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని తెలిపారు. స్థానిక గ్రీన్ గ్రోవ్ పాఠశాల పరీక్ష కేంద్రంలో 200 మంది, న్యూ లిటిల్ ఫ్లవర్ పరీక్ష కేంద్రంలో 180 మంది, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 160 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఆటో ఢీకొని బాలుడు మృతి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

అడవిదేలపల్లి మండలం పరిధిలోని గోనియా తండాలో ఆటో ఢీకొని బాలుడు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం గొనియా తండాలో రాత్రి ఇంటిముందు ఆడుకుంటున్న బాలుడు పాతలోతు ప్రేమ్ కుమార్(3) కిరాణా సామాన్లు అమ్మే ఆటో అతివేగంతో ఢీకొట్టింది. గమనించిన డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలి పారిపోయాడు. డ్రైవర్ నిర్లక్ష్యం అతివేగంతో నడపడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు గుర్తించారు. ఈ ఘటనలో బాలుడికి తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు మిర్యాలగూడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఢీ కొట్టిన ఆటో వాహనాన్ని మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు తెలిపారు. తండ్రి పాతలోత్ బాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై హరిబాబు తెలిపారు.

విధ్యార్థులకు పరీక్ష సామాగ్రి వంపిణీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ జిల్లాలో చిట్యాల మండలం వనిపాకల, నార్కట్‌పల్లి మండలం తొండల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పదవ తరగతి విధ్యార్థులకు అవసరమైన పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిల్‌లు, ఎరాజర్స్,స్కేల్స్ మొదలగు పరీక్ష సామాగ్రిని అందచేశారు. ఈ సంధర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి, పుడమి సాహితి వేదిక సామాజికా సేవా విభాగం కన్వీనర్ షేక్ జానీ అఫ్జన్, చిట్యాల పోలీస్ సీఐ కొలను శివరాంరెడ్డి, పుడమి సాహితీ వేదిక కార్యవర్గ సభ్యులు డాక్టర్ కత్తుల హరి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సైదులుగౌడ్, నీరజ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మల్లేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ ఉదంతంపై నిరసన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ వుదంతాన్ని నిరసిస్తూ మహాత్మ గాంధీ యూనివర్సిటీలో సైన్స్ కాలేజీ నుండి మెయిన్ గేట్ వరకు అఖిల భారతియ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు చత్రపతి చౌహన్ మాట్లాడారు. నిరుద్యోగులకు న్యాయం జరగాలన్న వెంటనే ఈ కేసును సిబిఐ లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, టిఎస్పీఎస్సీ రద్దు చేసిన పరీక్షలన్నిటిని మళ్లీ నిర్వహించాలని టీఎస్పీఎస్సీ ప్రక్షాళన చేయాలని దీనికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ యూనివర్సిటీ అధ్యక్షులు పరశురామ్, ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షులు శివ, స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ కన్వీనర్ మహేష్, స్టూడెంట్ ఫర్ సేవ కన్వీనర్ సాయి చందు ఉపాధ్యక్షులు సాయినాథ్ , మణిదీప్, అర్చన కార్యదర్శి నాగసాయి, సంయుక్త కార్యదర్శి శ్రీజ, విజయ్, శ్రవణ్, అక్షర్ రాజ్, ప్రణతి, శ్రుతి, షణ్ముకి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మండల స్థాయిలో వివిధ కేటగిరీల కింద ఎంపికైన గ్రామపంచాయతీ సర్పంచులకు జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం శుక్రవారం స్థానిక సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అవార్డులను స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1977-78 ఎస్ఎస్‌సీ పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. అనంతరం ఆడిటోరియం పునర్నిర్మాణానికి పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికంగా సహకరించిన దాతలు సన్మానించారు.

కూతురు మీద బెంగతో తల్లి ఆత్మహత్య

నవతెలంగాణ-నల్లగొండ

కూతురు మీద బెంగపెట్టుకొని మనస్థాపం చెందుతూ ఓ గృహిణి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం జిల్లా కేంద్రంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని వీటి కాలనీకి చెందిన లకుమారపు ఝాన్సీ (45) గత కొద్దిరోజుల క్రితం కూతురు శ్రీజ వివాహం జరిగింది. వివాహమైన కూతురు ఇటీవల అమెరికాకు వెళ్లిపోవడంతో కూతురు మీదుగా బెంగ పెట్టుకొని శుక్రవారం తన భర్త శ్రీనివాస్ ఉద్యోగరీత్యా డ్యూటీకి వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడింది. భర్త ఫిర్యాదతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

నవతెలంగాణ-కట్టంగూర్

విద్యార్థులు పరీక్షలను ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా తమ మేధాశక్తితో రాయాలని డీఈవో బొల్లారం బిక్షపతి సూచించారు. శుక్రవారం మండలంలోని పామనగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నల్లగొండ లైన్స్ క్లబ్ సహకారంతో అందించిన పరీక్షా సామాగ్రిని 9, 10వ తరగతి విద్యార్థులకు ఆయన అందజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక, సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు చిలుకూరి రామకృష్ణ, సతీష్ ,రిటైర్డ్ అధికారి పిచ్చయ్య, శంకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులు ఉన్నారు.

అదనపు కట్నం వేధింపులతో మహిళ మృతి

- మృతిపై విచారించిన డీఎస్పీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

అదనపు కట్నం వేధింపులతో మహిళ మృతి చెందిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది.ఎన్నెస్పీ క్యాంపు దగ్గర నివసించే ఆత్కూరి సుబ్బారావు భార్య ఆత్కూరి గేయశ్రీ (28) గురువారం సాయంత్రం ఉరివేసుకొని మృతి చెందింది. మృతురాలు తండ్రి దోకుపర్తి ఈశ్వర నాగప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నవీన్‌కుమార్ కేసు నమోదు చేశారు. కోదాడ డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం గేయశ్రీ మృతి చెందిన సంఘటనపై విచారణ చేపట్టారు. ఖమ్మం జిల్లా మధిర పట్టణానికి చెందిన డోకుపర్తి ఈశ్వర నాగప్రసాద్ కూతురును సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణానికి చెందిన ఆత్కూరు సుబ్బారావుతో ఆరేండ్ల కింద వివాహమైంది.మూడేండ్ల బాబు వెంకటసాయికృష్ణ ఉన్నారు.వివాహ సమయంలో రూ.3 లక్షల నగదు, పది తులాల బంగారం వరకట్నంగా ఇచ్చి వివాహం జరిపించారు. కిరాణం వ్యాపారం చేస్తున్నారని ఇటీవల అదనపు కట్నం కావాలంటు భర్త సుబ్బారావు అత్త పద్మ,ఆడబిడ్డ శ్వేత, తన కూతురు చెప్పిందని తెలిపారు.తన కూతురు మృతి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని మిత్రులు బంధువులు కోరారు.